మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి కాంగ్రెస్



16లో...

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 18,మార్చి 2025 16 పేజీలు



# నిధులు అందేనా.. నీళ్ళు వచ్చేనా







- యేండ్ల తరబడి ఎదురుచూపులే
- సాగునీరు లేక అన్నదాతల వెతలు
- అసెంబ్లీ సమావేశాలపైనే గంపెడాశలు
- గళం విప్పి నిధులు రాబట్టాలని వేడుకోలు

భువనగిరి, ప్రభాతవార్త :

దశాబ్దాలు గడిచిపోతున్న సాగునీరు లేక ఎడారిగా మారుతున్న బీడు భూముల దశ, దిశలు మాత్రం మారడం లేదు. జిల్లాలో వ్యవసాయ రైతాంగం పక్కనే ప్రవహిస్తున్న బిక్కేరువాగులను, చిన్ననీటి వనరులను అందించే సాగునీటి కాలువలపైనే ఆధారపడి అన్నదాతలు జీవన పోరాటాన్ని సాగిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగునీటి వనరులను కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులు జిల్లాలో రిజర్వాయర్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రెండు దశాబ్దాలు గడిచిపోతున్నా ధర్మారం (బునాదిగాని కాలువ) మూడు అడుగులు ముందుగు, ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా పనులు సాగుతున్నాయి. గత 19 యేండ్ల క్రితం అప్పటి చిన్ననీటి పారుదల శాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో శంకుస్థాపన చేశారు.

2లో..

# ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం



- ముందుగా సంస్కృతం పేపర్లు మూల్యాంకనం చేస్తున్న లెక్చరర్లు
- నాలుగు విడతల్లో మూల్యాంకనం
- పారదర్శకంగా మూల్యాంకనం
- సీసీ కెమెరాల పర్యవేక్షణలో దిద్దుతున్న అధ్యాపకులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఎగ్జామినర్ల నియామకం
- అధికారుల నిరంతర పర్యవేక్షణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఒకవైపు జరుగుతుండగానే మరోవైపు సకాలంలో ఫలితాలను ప్రకటించాలని ఉద్దేశంతో ప్రభుత్వము, అధికారులు మరోవైపు జవాబు పత్రాల మూల్యాంకన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 10న నల్లగొండ జిల్లా కేంద్రంలో మూల్యాంకనాన్ని ప్రారంభించారు. ఈనెల 5న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈనెల 22 తో పరీక్షలు ముగియనున్నాయి. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి పరీక్షలు ఉండటంతో ఈనెల 22న ముగుస్తాయని అధికారులు ముందుగానే షెడ్యూల్ను విడుదల చేశారు. త్వరగా మూల్యాంకనాన్ని పూర్తి గావించి ఫలితాలను అనుకున్న సమయంలో ప్రకటించాలని అధికారులు మూల్యాంకనాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నారు. ముందుగా ఈనెల 10న సంస్కృతం సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనాన్ని నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో దిద్దటం ప్రారంభించారు. ఈ మేరకు 40 మంది సబ్జెక్టు ఎగ్జామినర్ లను నియమించి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో మూల్యాంకనము కొనసాగుతుంది. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలు మొదలుకొని థియరీ పరీక్షలు, మూల్యాంకనం కూడా సీసీ కెమెరాల నడుమ నిర్వహించడం గమనించదగ్గ విషయం. ప్రభుత్వము అత్యంత పకడ్బందీగా పరీక్షలను నిర్వహించడంతోపాటు మూల్యాంకనాన్ని కూడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా మూల్యాంకనాన్ని పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టింది.

2లో...

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మార్చి 17 ప్రభాతవార్త:

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు.

2లో..

# విద్యార్థులు అత్యున్నత స్థానం సాధించాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2లో..

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 17

సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలని, ఇందుకు ముందే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని, ఆ లక్ష్యం సమాజంలో అత్యున్నత స్థానం అయి ఉండాలని, దాన్ని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులను ప్రోత్సహించారు.

# ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఒకవైపు జరుగుతుండగానే మరోవైపు సకాలంలో ఫలితాలను ప్రకటించాలని ఉద్దేశంతో ప్రభుత్వము, అధికారులు మరోవైపు జవాబు పత్రాల మూల్యాంకన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 10న నల్లగొండ జిల్లా కేంద్రంలో మూల్యాంకనాన్ని ప్రారంభించారు. ఈనెల 5న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈనెల 22 తో పరీక్షలు ముగియనున్నాయి. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి పరీక్షలు ఉండటంతో ఈనెల 22న ముగుస్తాయని అధికారులు ముందుగానే షెడ్యూల్ను విడుదల చేశారు. త్వరగా మూల్యాంకనాన్ని పూర్తి గావించి ఫలితాలను అనుకున్న సమయంలో ప్రకటించాలని అధికారులు మూల్యాంకనాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నారు. ముందుగా ఈనెల 10న సంస్కృతం సబ్జెక్టు జవాబు పత్రాల మూల్యాంకనాన్ని నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో దిద్దటం ప్రారంభించారు. ఈ మేరకు 40 మంది సబ్జెక్టు ఎగ్జామినర్ లను నియమించి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో మూల్యాంకనము కొనసాగుతుంది. ఈ విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్షలు మొదలుకొని థియరీ పరీక్షలు, మూల్యాంకనం కూడా సీసీ కెమెరాల నడుమ నిర్వహించడం గమనించదగ్గ విషయం. ప్రభుత్వము అత్యంత పకడ్బందీగా పరీక్షలను నిర్వహించడంతోపాటు మూల్యాంకనాన్ని కూడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా మూల్యాంకనాన్ని పూర్తిచేసే దిశగా చర్యలు చేపట్టింది. అధికారులు కూడా ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోకుండా ఉండేందుకు కష్టపడి చదివి పరీక్షలు రాసినందుకు పారదర్శకంగా మూల్యాంకనం చేయించి కష్టపడి చదివిన విద్యార్థికి ఫలితము దక్కేలా చూస్తున్నారు. నల్లగొండలో మూల్యాంకనం నిర్వహించే ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జవాబు పత్రాలను ఓపెన్ చేయడం మొదలుకొని మూల్యాంకనం పూర్తయ్యే వరకు సీసీ కెమెరాలు పర్యవేక్షణ జరుగుతుంది. నాలుగు విడతల్లో మూల్యాంకనాన్ని పూర్తి చేయాలని ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. మొదటి విడతగా ఈనెల 10న సంస్కృతం సబ్జెక్ట్ జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం ప్రారంభించారు. ఈనెల 22న రెండో విడత మూల్యాంకనం ప్రారంభం కానుంది. రెండో విడతలో తెలుగు, హిందీ, ఆంగ్లము, గణితము, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల జవాబు పత్రాల మూల్యాంకనము జరుగుతుంది. ఈనెల 24న మూడో విడత మూల్యాంకనంలో భౌతిక శాస్త్రము, అర్థశాస్త్రము జవాబు పత్రాల మూల్యాంకనము ప్రారంభిస్తారు. అదేవిధంగాఈనెల 26న మూడో విడతలో భాగంగా రసాయనిక శాస్త్రం, కామర్స్, జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. ఈనెల 28న నాలుగో విడత మూల్యాంకనం లో భాగంగా చరిత్ర, బయాలజీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనము నిర్వహిస్తారు. నాలుగు విడతల్లో మూల్యాంకనాన్ని పూర్తి చేసి ఏప్రిల్ 10 నాటికి మూల్యాంకనము ముగించేలా అధికారులు చర్యలు చేపట్టారు. మూల్యాంకనం చేసేందుకు గాను 1800 మంది ఎగ్జామినర్ లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా మరో 1500 మందిని బాయ్స్ ను నియమించారు. ఇంటర్ బోర్డు నుంచి ఎవరికైతే సబ్జెక్టుల వారీగా ఎగ్జామినర్స్ గా ఉత్తర్వులు జారీ చేశారు వారు మాత్రమే మూల్యాంకనంలో పాల్గొంటున్నారు. బోర్డు ఆదేశాలు లేకుండా ఎవరిని తీసుకోవడం లేదు. ప్రతిరోజు కళాశాలలకు హాజరయ్యే అధ్యాపకులు ఏ విధంగా బయోమెట్రిక్ విధానాన్ని అనుసరిస్తున్నారు అదేవిధంగా మూల్యాంకన కేంద్రంలో కూడా బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. జవాబు పత్రాలు దిద్దేందుకు లెక్చరర్స్ ప్రతిరోజు ఉదయం 10:30 గంటలకు కేంద్రానికి చేరుకొని బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది. సమయం దాటిన తర్వాత వచ్చిన వారిని అనుమతించరు. ఒక్కొక్క ఎగ్జామినరు రోజు 30 జవాబు పత్రాలు మాత్రమే మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఇంటర్ బోర్డు అధికారుల నియమ నిబంధనల మేరకు జవాబు పత్రాల మూల్యాంకనము జరుగుతుంది. ఎక్కువ జవాబు పత్రాలు దిద్దుతామంటే అందుకు అధికారులు అంగీకరించరు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి అధ్యాపకులు నిత్యం నల్గొండకు చేరుకొని మూల్యాంకనం కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలోని లెక్చరర్లు మూల్యాంకనంలో పాల్గొనాల్సిందిగా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా జిల్లాల ఇంటర్ విద్యాశాఖ అధికారులు జారీచేసిన ఉత్తర్వుల మేరకు ఎగ్జామినర్లు మూల్యాంకనంలో పాల్గొంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల లెక్చరర్లు కూడా ఎగ్జామినర్స్ గా నియమించారు. ఒకవైపు పరీక్షల నిర్వహణలో మరోవైపు జవాబు పత్రాల మూల్యాంకనంలో అధికారులు బిజీగా ఉన్నారు. సకాలంలో ఫలితాలను ప్రకటిస్తేనే తిరిగి వెంటనే ఇన్స్టెంట్ పరీక్షలను సకాలంలో నిర్వహించే అవకాశం ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో ఇన్స్టెంట్ పరీక్షలను మే నెలలో నిర్వహించాల్సి ఉండగా వార్షిక పరీక్షల జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే ప్రక్రియ సకాలంలో ప్రారంభించి ఫలితాలను ప్రకటించి తప్పిన విద్యార్థుల నుండి వెంటనే ఫీజులను తీసుకొని తిరిగి ఇనిస్టెంట్ పరీక్షలను నిర్వహించాలి. ఇంటర్లో ఫెయిల్ అయిన విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకుగాను ప్రతి సంవత్సరము ప్రభుత్వము సప్లమెంటరీ పరీక్షలు మే నెలలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వెంటనే జూన్లో ఫలితాలను ప్రకటించి ఉత్తీర్ణులైన విద్యార్థులు జూలైలో డిగ్రీలో చేరే అవకాశం ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా ఉండాలంటే పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనాన్ని నిర్ణయించిన సమయానికి పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి సీసీ కెమెరాలు నడుమ మూల్యాంకనం జరుగుతుండడంతో జాగ్రత్తగా అధ్యాపకులు పేపర్లు దిద్దుతున్నారు.

# విద్యార్థులు అత్యున్నత స్థానం సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 17 ;;

సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రేరణ తరగతులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలని, ఇందుకు ముందే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని, ఆ లక్ష ్యం సమాజంలో అత్యున్నత స్థానం అయి ఉండాలని, దాన్ని సాధించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులను ప్రోత్సహించారు. పదవ తరగతి జీవితంలో అన్నింటికీ పునాది వంటిదని, అందువల్ల రానున్న పదవ తరగతి పరీక్షలను సవాల్ గా తీసుకొని రాయాలని చెప్పారు. ప్రతి గంట, ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా సమయాన్ని వృధా చేసుకోకుండా చదవాలన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, అలాగే స్మార్ట్ వర్క్, హార్డ్ వర్క్ రెండింటిని చేయాలని సూచించారు. పరీక్షలను బాగా రాసి 10/10 జీపీఎ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ ఇంచార్జ్ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, ట్రైనర్లు ఈ ప్రేరణ తరగతుల కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మార్చి 17 ప్రభాతవార్త:

వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, సివిల్ సప్లైస్ 2,దేవాదాయ శాఖ 2, జిల్లా కో ఆపరేట్ , ఆర్ అండ్ బి , జిల్లా సంక్షేమ , లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు.ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిధులు అందేనా .. నీళ్ళు వచ్చేనా ..?

భువనగిరి, ప్రభాతవార్త :

దశాబ్దాలు గడిచిపోతున్న సాగునీరు లేక ఎడాదిగా మారుతున్న బీడు భూముల దశ, దిశలు మాత్రం మారడం లేదు. జిల్లాలో వ్యవసాయ రైతాంగం పక్కనే ప్రవహిస్తున్న బిక్కేరువాగులను, చిన్ననీటి వనరులను అందించే సాగునీటి కాలువలపైనే ఆధారపడి అన్నదాతలు జీవన పోరాటాన్ని సాగిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగునీటి వనరులను కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులు జిల్లాలో రిజర్వాయర్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రెండు దశాబ్దాలు గడిచిపోతున్నా ధర్మారం (బునాదిగాని కాలువ) మూడు అడుగులు ముందుగు, ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా పనులు సాగుతున్నాయి. గత 19 యేండ్ల క్రితం అప్పటి చిన్ననీటి పారుదల శాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో శంకుస్థాపన చేశారు. దీనికి తోడు 22,500ల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పిల్లాయిపల్లి కాలువ ఆధునీకరణ కోసం అడుగులు వేశారు. యేండ్లు గడిచిపోతున్న 66 కిలోమీటర్ల పొడవు కాలువలు తవ్వాల్సి ఉండగా .. ప్రస్తుతం 61.64 కిలోమీటర్లు మాత్రమే తవ్వారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి 86.22కోట్ల నిధులు వెచ్చించాల్సి ఉన్నట్లు అధికారులు ప్రతిపాదనలు సిద్దం చేశారు. అదే ధర్మారెడ్డి కాలువ కింద 17,788 ఎకరాలకు సాగునీరును అందించాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించగా ... 51.15 కిలోమీటర్ల కాలువను ఆధునీకరణ చేయాల్సి ఉండగా ... 29.72కిలోమీటర్ల వరకు తవ్వారు. మిగిలిన పనిని పూర్తి చేయడానికి మరో 123.98కోట్ల నిధులు మంజూరు చేయాల్సి ఉంది. 20,575 ఎకరాలకు సాగునీరు అందించాల్సిన బునాదిగాని కాలువ 98.64 కిలోమీటర్లు ఆధునీకరించాల్సి ఉండగా ... ప్రస్తుతం 55.5 కిలోమీటర్ల పొడువు తవ్వారు. మిగిలిన పనిని పూర్తి చేయడానికి 269.16కోట్ల నిధులు మంజూరు అయినప్పటికి ప్రస్తుత పనులు టెండర్ ధశలోనే ఉన్నాయి. దశాబ్దాలు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రధాన సాగునీటి వనరుల కాలువలన్ని అసంపూర్తిగానే అర్ధాంతరంగా ఆగిపోయాయి. ప్రధానంగా బునాదిగాని కాలువ, ఏప్రిల్ 24,2006న శంకుస్థాపన జరిగిన పనులు 19 యేండ్లు గడిచిపోతున్నా ఆత్మకూరు పరిసరాల ప్రాంతాల్లో దాటి అడుగులు వేయలేకపోతుంది. ఇదిలా ఉండగా ... జిల్లాలో సాగునీటి వనరులు లేక ఎడారిగా మారిన భూములను సస్యశ్యామలంగా మార్చాలనే బృహత్కర లక్ష్యంతో గత ప్రభుత్వం కొమరవెల్లి మల్లన్నసాగర్ నుంచి ములకలపల్లి వరకు ప్యాకేజీ 15 కింద వచ్చే కెనాల్ ద్వారా 63,300ల ఎకరాలకు సాగునీటిని అందించాలని శ్రీకారం చుట్టారు. లక్ష్యం నెరవేరితే తుర్కపల్లి, ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట మండలాల రైతులకు సాగునీటి సమస్య తీరనుంది. నృసింహా సాగర్ రిజర్వాయర్ కింద 2300ల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో అడుగులు పడ్డాయి. ములకలపల్లి నుంచి బస్వాపురం వరకు ప్యాకేజీ 16 కింద నిర్మాణాలు పూర్తి చేస్తే 1,65,500ల ఎకరాలు సాగు విస్తీర్ణంలోకి రానుంది. ఈ కెనల్ సకాలంలో పూర్తి అయితే తుర్కపల్లి, ఆలేరు, ఆత్మకూరు, గుండాల, మోటకొండూర్, యాదగిరిగుట్ట, భువనగిరి, బీ.బీ.నగర్, వలిగొండ, చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట, మోత్కూరు మండలాల రైతులకు సాగునీటి సమస్య శాశ్వతంగా తీరే అవకాశాలు ఉన్నాయి. కొండపోచమ్మసాగర్ నుంచి ప్రవశించే జలాశయాలతో సకాలంలో పూర్తి అయితే జిల్లా వ్యాప్తంగా 3,25,937 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇందులో తుర్కపల్లి కెనాల్ కింద 27,167 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందాల్సి ఉంది. ఇది పూర్తి అయితే తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలకు ఎం.తుర్కపల్లి కెనల్ పూర్తి అయితే 18,775 ఎకరాల విస్తీర్ణం సాగులోకి రావడం జరుగుతుందని ఇరిగేషన్ శాఖ అదికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది పూర్తి అయితే బొమ్మలరామారం, తుర్కపల్లి, మండలాల రైతులకు సాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. రావుల్‌కోల్ లింక్ కెనాల్ ద్వారా 28,195 ఎకరాలకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. ఈ కెనాల్ సకాలంలో పూర్తి అయితే బొమ్మలరామారం, బీ.బీ.నగర్ మండలాల్లో నీటి సమస్యకు చెక్ పెట్టినట్లు అవుతుంది. ప్యాకేజీ 7 కింద 31,177 ఎకరాల విస్తీర్ణానికి సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. ఇది సకాలంలో పూర్తి అయితే గుండాల మండలంలో 29,700ల ఎకరాలు, మోత్కూరు మండలంలో 14,076 ఎకరాలకు సాగునీరు అందనుంది. ఫేజ్2 ఏఆర్ఎంసీ, సీఆర్ఎన్‌సీ, జీఎంసీ, రిజర్వాయర్ కెనాల్ పూర్తి అయితే గుండాల మండలంలో 14,030 ఎకరాలకు ఆలేరు మండలంలో 15,026 ఎకరాలకు సాగునీరు లభించనుంది. ఇదిలా ఉండగా ... యాదాద్రి జిల్లాకు సాగునీటి వనరులను అందించే గంగమ్మతల్లిని నిలువ చేసి గంధమల్ల రిజర్వాయర్‌ను తొలుత 860.25కోట్ల అంచనాలతో రూపకల్పన చేశారు. తొలుత 3.58కిలోమీటర్ల పొడవు, 52 మీటర్ల ఎత్తుతో నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీనిని ప్రస్తుతం 1.41 టీఎంసీలకు కుదించి సకాలంలో సాగునీటి వనరులను అందించాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రభుత్వం యేండ్ల తరబడి నుంచి నిధుల లేమీతో నలిగిపోతున్న ప్రధాన కాలువలన్నింటిని సకాలంలో పూర్తి చేసి సాగునీరు లేక బీడు భూములుగా మారుతున్న పంట భూములకు సాగునీరు అందించేందుకు ప్రస్తుతం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పి నిధులు రాబట్టాలని జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలకు ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం విజ్ఞప్తి చేశారు.









# గుండెపోటుతో ఆసుపత్రిలో కుప్ప కూలిన వ్యక్తి

### పరుగెత్తుకుంటూ వచ్చి కాపాడిన డాక్టర్

**దేవరకొండ, మార్చి 17, ప్రభాతవార్త:** తీవ్ర చాతి నొప్పితో చికిత్స కోసం ఓ రోగి డాక్టర్ దగ్గరకు వెళ్లాడు. ఆ డాక్టర్ పరీక్షలు చేయించడంతో గుండెపోటు అని నిర్ధారణ అయింది. రోగి కుటుంబ సభ్యులకు గుండె పోటుకు సంబంధించి డాక్టర్ వివరిస్తున్న సమయంలో ఆస్పత్రిలో కుర్చీలో కూర్చున్న రోగి ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. వెంటనే స్పందించిన డాక్టర్ సీపీఆర్ , షాక్ మిషన్ ద్వారా ఆగకుండా పదిహేను నిమిషాలు కష్టపడి ఆ రోగి ప్రాణాలు కాపాడారు. దేవరకొండ పట్టణంలో భవిత డిగ్రీ కాలేజ్ వద్ద ఉన్న వినాయక ఆస్పత్రిలో సోమవారం ఈ సంఘటన జరిగింది. సత్తయ్య (50) అనే వ్యక్తి మధ్యాహ్నం 2గంటల సమయంలో వినాయక ఆసుపత్రి డాక్టర్ మద్ది విజయ్ కుమార్ వద్దకు తీవ్ర చాతి నొప్పి సమస్యతో బాధపడుతూ వచ్చాడు. డాక్టర్ రోగికి పరీక్షలు చేయించిన తర్వాత గుండెనొప్పి అని తేలింది. అంతకుముందు బాగానే ఉన్నా రోగి కుర్చీలో కూర్చుని ఉండగా ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అతను స్పృహ తప్పి కుప్పకూలాడు. రోగి పరిస్థితిని గమనించిన డాక్టర్ విజయ్ కుమార్ వెంటనే





పరిగెత్తుకుంటూ రోగి వద్దకు వెళ్లారు. తన చేతితో రోగి చాతిపై తడుతూ సీపీఆర్, షాక్ మిషన్ సహాయంతో చికిత్స అందించడంతో కొంతసేపటికి ఆ వ్యక్తికి గుండె సాధారణంగా కొట్టుకోవడం మొదలైంది. వెంటనే ఆ డాక్టర్ గుండెపోటుకు సంబంధించి క్లాట్ డిసాల్వ్ ఇంజక్షన్ ఇచ్చి బిపి, హెచ్ఆర్ సాధారణంగా అయిన తర్వాత అంగీయోగ్రామ కొరకు పెద్ద ఆసుపత్రికి పంపించారు. డాక్టర్ విజయకుమార్ స్పందించి రోగిని కాపాడిన తీరును కుటుంబ సభ్యులు ప్రశంసించారు. నెంబర్ వన్ డాక్టర్ అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ చికిత్సలో డాక్టర్ క్రిష్ణ, వాళ్ల స్టాప్ కూడా సహాయం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# లారీ ప్రమాదంలో యువకుని మృతి

*మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం ప్రధాన రహదారిపై గల మసీద్ సమీపంలో సిమెంట్ లారీ ప్రమాదంలో వేపలసింగవరం గ్రామానికి చెందిన శ్రీరాంచిట్స్ కలెక్షన్ ఏజెంట్ పెద్దవరపు ఆంజనేయులు (26) అనే యువకుడు స్పాట్‌లో అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనం తోలుతూ అదుపుతప్పి సిమెంట్ లారీ టైర్‌కు తగిలి టైర్ కిందపడటం వల్ల ఆంజనేయులు అక్కడికక క్కడే మృతి చెందాడు.

# కొట్టాల గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

*మర్రిగూడ,17మార్చి,ప్రభాతవార్త:*



కొట్టాల గ్రామ పంచాయతీ కార్మికుడు ఉబ్బు నరసింహ(35) ఆదివారం రాత్రి మరణించారు.పలువురు నాయకులు,గ్రామ పెద్దలు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మృతి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు నరసింహ కుటుంబాన్ని ఆదుకోవాలని,ఎక్స్‌గ్రేషియా అంద జేయాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.ప్రభుత్వం నుండి వారికి ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*హాలియా, ప్రభాతవార్త,మార్చి 17:*



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనుముల మండలం చర్మారెడ్డి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రకాష్ అన్నారు. సోమవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప ,గొప్ప లక్ష్యాలను ఎంచుకొని గొప్ప, గొప్ప విజయాలు సాధించి అమ్మా, నాన్నల ఆశయాలను నెరవేర్చాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 21 నుండి జరిగే 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురి ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు లిల్లీ తెరిసా, నిర్మల, రేణుక, వెంకట్ రెడ్డి, షర్ఫుద్దీన్, శ్రీనివాస్, శ్యామల , చంద్రకళ, సిఆర్పి శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డు అందుకున్న నరేష్



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 17:** హాలియా మున్సిపాలిటీకి చెందిన గొట్టిముక్కల నరేష్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ సర్టిఫైడ్ ట్రైనర్ అవార్డును ఆదివారం నల్గొండలో జరిగిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరరావు ఆదేశాలతో ఈ అవార్డును ప్రముఖ రచయిత బెల్లి యాదయ్య, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ నూనె సుదర్శన్, రీజినల్ సెక్రటరీ కోట్ల సాయి కిరణ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. నెల రోజులు శిక్షణలో మోటివేషనల్ స్పీకర్ గా ఎలా మాట్లాడాలి ఎలా ఉండాలి అనేటటువంటి మెలకువలు నైపుణ్యపు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతు నేటి సమాజానికి తన వంతుగా ఏదైనా చేయాలన్న బాధ్యతతో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ లో బాధ్యతలు తీసుకొని సమాజానికి సేవ చేయడమే లక్ష్యంగా పనిజెస్తా నన్నారు. తనలాగే ఇంకా ఎంతోమంది ట్రైనర్లుగా తయారయ్యి సమాజంలో మార్పుని తీసుకురావాలని కోరారు. ఇంటికి ఒక ట్రైనర్ ఊరికి ఒక స్పీకర్ అనే నినాదంతో ఈ కార్యక్రమం ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ మెంటర్లు, స్పీకర్స్ ట్రైనర్స్ వీరెల్లి శ్రీలత, హర్షిత, అంజిరెడ్డి, పృధ్వి, రవి, పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న గౌని రాజా రమేష్ యాదవ్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 17:*



అనుముల మండలం చింతగూడెం గ్రామంలో సోమవారం యాదవుల కులదైవం గంగమ్మ తల్లి జాతరలో బైరెడ్డి కోటిరెడ్డితో కలిసి నల్గొండ జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ఈ ప్రాంతవాసులు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకున్నారు. కార్యక్రమంలో మందడి సుధాకర్ రెడ్డి, కూరాకుల సైదులు, కూరాకుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కూరాకుల రామయ్య, కూరాకుల సత్యనారాయణ, బూడిద గోవిందు యాదవ్, రాజశేఖర్ యాదవ్ కూరాకుల సోమరాజు, పిల్లి రవి, పిల్లి కొండలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యర్థుల దాడిలో మాజీ సర్పంచ్ మృతి

*నూతనకల్.. మార్చి 17 ప్రభాతవార్త..*



ప్రత్యర్థుల దాడిలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్నేచు చక్రయ మృతి చెందినట్లు డి.ఎస్.పి రవికుమార్ తెలిపారు ఆయన తెలిపిన విరాల ప్రకారం సోమవారం సాయంత్రం 13 మంది వ్యక్తులు కర్రలు గొడ్డలితో దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స నిమిత్తం మృతి చెందినట్లు వారు తెలిపారు మృతుని కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు

# రేషన్ బియ్యం పట్టివేత



**కోదాడ, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రజా పంపిణీ వ్యవస్థ లో పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్న ఆటోను పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు సోమవారం మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన రామపురం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సుల్తాని రాము అక్రమంగా, రేషన్ బియ్యం ను చిలుకూర్ గ్రామంలో రేషన్ కార్డుల దారుల వద్ద తక్కువ రేటుకు కొనుగోలు చేసి 3 క్వింటలు తన ఆటో లో ఆంధ్ర కు తరలిస్తుండగా పట్టుబడి చేసినట్లు ఆయన తెలిపారు. పౌరసరఫరాల డిటి మైల రామిరెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొని ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

*నేరేడుచర్ల మార్చి17 ప్రభాతవార్త*

రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొని విద్యార్థి మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ శివారులో సోమవారం జరిగింది. ఎస్ఐరవిందర్ తెలిపిన వివరాల ప్రకారం పాలకవీడు మండలం బెట్టతండాకు చెందిన బండావత్ సందీప్ (20) హైదరాబాద్ లోని మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. హోలీ పండగకు ఇంటికి వచ్చిన సందీప్ నల్లగొండ జిల్లా హాలియాలో జరిగే తన స్నేహితుడి వివాహం కోసం తన తండ్రి ద్విచక్ర వాహనం తీసుకోని వెళ్తున్న సమయంలో మార్గమధ్యలోని చిల్లేపల్లి చెరువు సమీపంలోని మూలమలుపు వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైనాయి. వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియాఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్ష చేసి మార్గమధ్యలోనే చనిపోయినట్లు తెలిపారు. బండావత్ శ్రీనునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు

# జూనియర్ సివిల్ కోర్ట్ అసిస్టెంట్ ప్లీడర్ గా ఉన్నం చిన్న వీరయ్య

*నిడమనూరు ప్రభాతవార్త మార్చి17*



నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలం నిడమనూరు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఉన్నం చిన్న వీరయ్యని ప్రభుత్వం సోమవారం జూనియర్ సివిల్ కోర్టుకు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నియమకానికి సహకరించిన సీఎల్పీ నేత మాజీ మంత్రి జానారెడ్డి కి, రోడ్లు భవనాలు మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజక వర్గ నాయకులు,కర్నాటి లింగారెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తదితరులు ధన్యవాదాలు తెలిపారు.




# నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త:**
నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి పద్మావతి అధ్యక్షత వహించి విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్న అడిషనల్ ఎస్పీ కొల్లు సురేష్ గారి తల్లిదండ్రుల కొల్లు అప్పారావు, రాజ్యలక్ష్మి ౖ లను ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కొల్లు రాజ్యలక్ష్మి ౖ మాట్లాడుతూ విద్యార్థులకు,వారి పిల్లలను ఏ విధంగా పెంచి పరీక్షలకు సిద్ధమయ్యే పరిస్థితులను తెలియజేసి, గ్రామంలో 10వ తరగతి విద్యార్థులు తొలిమెట్టుగా అనుకొని పరీక్షలను మంచిగా రాసి మంచి మార్కులతో పాసై మంచి పేరు తెచ్చుకొని మంచి ఉద్యోగాలలో కొనసాగాలని కోరినారు. గ్రామస్తులు మాజీ సర్పంచ్ దేవ బత్తిని వెంకట నరసయ్య మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు మాజీ ఎంపీటీసీ నల్లమాద నారాయణరావు మాట్లాడుతూ పదవ తరగతిలో పాఠశాలలో అత్యధిక మార్కులు వచ్చిన మొదటి, రెండవ విద్యార్థులకు బహుమతులు ఇస్తానని తెలిపారు. షేక్ లాల్ సాబ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి ప్రవర్తన మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఈ పాఠశాల నుండి మంచి మార్కులతో ఉన్నత సదులు చదివి అభివృద్ధి చెందాలని ఎదుటివారికి గౌరవ మర్యాదలు ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు,వెంకటరమణ, కొంపల్లి శ్రీనివాస్ రావు, సీతారామయ్య, యాదగిరి, ,శ్రీహరి, సైదులు, సిఆర్పి నందిగామ రామారావు, ఎస్ కే రఫీ, రజియా బేగం, జ్యోతి, గ్రామస్తులు నరసయ్య విద్యార్థిని విద్యార్థులు విష్ణు, ఇందిరాగాంధీ, విజయ్, నిహారిక , యశ్వంత్, వేణు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాల కార్యాచరణ...




**కోదాడ ,మార్చి 17 ,ప్రభాతవార్త:**
స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం సూర్యాపేట జిల్లా సైన్స్ అధికారి ఎల్ . దేవరాజు సారధ్యంలో పాఠశాల స్థాయి సైన్స్ ప్రయోగాలు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా సబ్బు తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాలలో సైన్స్ విభాగం ఉపాధ్యాయులు విద్యార్థులకు సబ్బు తయారీ, చేతుల పరిశుభ్రత, వాషింగ్ మెటీరియల్ ,క్లీనింగ్ డిటర్జెంట్స్ తయారు చేయడంలో మెలకువలను ప్రత్యక్షంగా నేర్పడాన్ని జిల్లా సైన్స్ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు డి. మార్కండేయ సైన్స్ విభాగం ఉపాధ్యాయులు ఈ.శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య, హేమలత, రాణి, సునీల, అశోక్ గౌడ్, ముక్తార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట



**చిలుకూరు మార్చి 17 ప్రభాతవార్త**
స్తిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఎం సీనియర్ నాయకులు వీణ పల్లి వెంకటేశ్వర్లు. మెదరమెట్ల వెంకటేశ్వరరావు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు లు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు సామూహిక నిరాహార దీక్ష చేసి ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కరుణ శ్రీ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను రైతు రుణమాఫీ. రైతుబంధు లను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేటి రాములు. ఎగ్గటి లింగయ్య యాదాల వీరస్వామి గడ్డపాటి కిరణ్ గట్టు లింగయ్య నాగేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## 50 ఫీట్ల మేర రహదారి విస్తరించాలని వినతి



**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త:**
మండలంలోని కాగిత రామచంద్రపురం నుండి రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో నష్టం జరుగుతుందని ప్రజలు సోమవారము కలెక్టర్కు ప్రజావాణిలో విన్నవించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం 50 ఫీట్ల మేర స్థలాన్ని సేకరించి రహదారి విస్తరిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతము 56 ఫీట్ల మేర స్థలాన్ని సేకరించి రహదారిని విస్తరణ చేస్తున్న నేపథ్యంలో రహదారికి ఇరువైపులా ఉన్న గృహాలను తొలగించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 50 ఫీట్ల మేర స్థలాన్ని సేకరిస్తే కొంతమేరకు ఇబ్బంది జరగదని పేర్కొన్నారు. కొద్దిరోజులుగా విస్తరణ పనులు జరుగుతున్నాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం 50 ఫీట్ల స్థలం మేరకు సేకరించి రహదారులను విస్తరించాలని ప్రజలు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ సంబంధిత అధికారులకు సమస్యను పరిశీలించాలని ఆదేశించారు. రహదారి విస్తరణతో ఎంతో మంది గృహాలు దెబ్బతినే పరిస్థితి నెలకొంది. కొందరి రైతుల భూములు కూడా రహదారి విస్తరణ కింద ఫోన్ ఉన్నాయి.

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**చిలుకూరు మార్చి 17 ప్రభాతవార్త**
మ్తండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9 వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చేసిన వివిధ సంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బేతవోలు జిల్లా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులకు పాద సేవ చేశారు. విద్యార్థులు వారి యొక్క లక్ష్యాలను సేదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు ఎం. గురవయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి. హుస్సేన్ఏడుకొండలు. ఆదినారాయణ. కవిత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గురుకుల బాలికల ప్రతిభ

**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త:**
విజయవాడలో వైఎంకే అకాడమి ఆధ్వర్యం లో నిర్వహించిన అమరావతి కప్ కరాటే నేషనల్ ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీల్లో నడిగూడెం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన అమరబోయిన అశ్విత కటా వి భాగంలో సిల్వర్ మెడల్,మర్రి మీశ్రిత, తాళ్ళ పాక బ్లెస్సి,కటా విభాగంలో గోల్డ్ మెడల్, పాలడుగు లక్ష్మి ౖ చరణ్య కటా విభాగం లో సిల్వర్ మెడల్, సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు అభినందించారు . .ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి



**)నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త:**
మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా మండల విద్యాధికారి బాజా ఉపేందర్ రావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. తమ తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల ఆశయాన్ని సాధిస్తూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు.విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అయిన ఫ్యాడు, పెన్ , పెన్సిల్ , ఎరేజర్, స్కేల్ తదితర మెటీరియల్ త్రిపురవరం గ్రామానికి చెందిన మరింగంటి శ్రీనివాసాచార్యులు ,మరింగంటి నాగేంద్రాచార్యులు వారి తండ్రిఅయినా మరింగంటి రంగాచార్యులు గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు అందించడం జరిగినది. వారికి పాఠశాల తరఫున మండల విద్యాధికారి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామదాసు, సుధాకర్, రాంబాబు, వీరబ్రహ్మం, శ్రీనివాసరావు , రమేష్ జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దీక్షలు



**నడిగూడెం, మార్చి 17, ప్రభాతవార్త**
:శీది రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష సోమవారం మూడవ రోజుకు చేరింది.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేయకుండా కాలయాపన చేస్తూ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, మరియు మిగతా ఉద్యోగ ఫలితాలను నియమాకాలను విడుదల చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణకు సామాజిక న్యాయం జరిగే విధంగా చట్టం చేయాలని తెలుపుతూ అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు మరియు ఫలితాలను చేపట్టారాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఇదేవిధంగా కొనసాగిస్తే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా భూస్థాపితం చేస్తామని తెలియజేశారు.ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మిట్టగలుపుల మోషే మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, నికిత్ రాహుల్ శ్రీధర్ రిత్విక్ రిషి నరేష్ సురేసు మహేష్ పవన్ నవీన్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత...

**కోదాడ, మార్చి 17, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన కాకి షణ్ముఖ రావు కుటుంబనికి సోమవారం తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్, ఆయన మిత్ర బృందం గ్రామములోని కొంతమంది దాతల సహకారంతో నిరుపేద కుటుంబనికి అండగా 47100 రూపాయలు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమములో పెండెం వెంకట్రాం గౌడ్, మామిడి కిషోర్, బాలేబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.




## పాల ధరలను పెంచి రైతులను ఆదుకోవాలి

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త:*

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాల ధరలను లీటర్ కు 12 రూపాయలు తగ్గించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రభుత్వం పాల ధరలను పెంచి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మదర్ డైరీ విజయ్ డైరీ ఆస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు. మూడు నాలుగు నెలల నుండి రైతుల పాల బిల్లులు ఇవ్వకుండా పాడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వరి పంట ఎండిన రైతులకు ఎకరాకు నలభై వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఇప్పటికీ కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, తక్షణమే రైతుల రుణాలను మాఫీని చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే భవిష్యత్తులో రైతులు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి



ప్రభాకర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గాదే లింగ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గూడూరు నరోత్తం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, బిజెపి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు పాదం గణేష్, మండల కోశాధికారి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడెం పాండురంగం, మండల యువ మోర్చా అధ్యక్షులు కసగోని వంశీ, నాయకులు ప్రతాప్ గౌడ్, శ్రీరాం దిలీప్, శ్రీధర్ రావు, దొడ్ల బిక్షపతి, జిలకపల్లి వీరేశం, కడెం సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*రామన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త*



మండలంలోని కొమ్మాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు సుపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎర్ర జ్యోతి బస్సు వ్యవహరించగా, జిల్లా కలెక్టర్ గా కొండగడప రంజిత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కొండగడప సాయిచంద్ తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత ను పెంపొందించవచ్చు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ వెంకన్న, నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస చారి, గడ్డం శ్రీనివాస్, సమరీన్ పాల్గొన్నారు

# పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త:*

రాయరావుపేటలోని సర్వే నెంబర్ 178 ప్రభుత్వ భూమిలో గ్రామంలో ఇంటి జాగా లేని పేదలకు ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేయాలని, సర్వే నెంబర్ 30, 31 భూమిలో అర్ధరాత్రి మట్టిని తొవ్వుకెళ్ళుతున్న మట్టి మాఫియాపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పోరుబాటలో భాగంగా ధర్నా నిర్వహించి ఎమ్మార్వో శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆర్డీవో కృష్ణారెడ్డికి,కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ 1999లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రాయరావుపేటప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాపాలన సందర్భంగా ఏర్పాటు చేసిన రాయరావుపేట గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకున్న వారిలో మొదటి విడతగా సొంత జాగా ఉన్న వాళ్లకి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ఇంటి స్థలం లేని పేదలు ఆందోళనకు గురవుతున్న పరిస్థితుల్లో సిపిఎం పోరుబాటలో భాగంగా ఆదివారం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నారన్నారు. విషయం తెలుసుకున్న బీబీనగర్ ఎమ్మార్వో, ఎస్సై తో పాటు రెవెన్యూ, పోలీసు సిబ్బంది వచ్చి వేసిన గుడిసెలను తొలగించారన్నారు. అందుకే ఈరోజు రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో నుంచి



కలెక్టర్ వరకు రాయరావుపేట గ్రామంలో పేదలకు సంబంధించిన సమస్యను వివరించి వినతి పత్రాలు సమర్పించామన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు మాట్లాడుతూ మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, వచ్చే ఏప్రిల్ నుండి మరో 3500 ఇండ్లు మంజూరు కానున్నాయని రెండో విడతలో రాయరావుపేటలో ప్రభుత్వ భూమి ఉన్నది కనుక సొంత జాగా లేని పేదలందరికీ అక్కడ కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఒవల్దాస్ సతీష్, గద్దె రాజు గద్దె యాదగిరి, శివాని, విజయ, పోరుబోతుల అనూష, రంగ శారద, రంగ చిత్తం కుమార్, గాడి కృష్ణ, పోరుబోతుల గణేష్, పసుపుల అరుణ్, బండ యాదగిరి, గంగదారి కృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 11శాతం రిజర్వేషన్లు కల్పించాలి

*అడ్డగూడూరు, మార్చి17 ప్రభాతవార్త:*



మాదిగల జనాభా దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. ఏ,బి,సి,డి వర్గీకరణకి చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ , అధికార ప్రతినిధి పనుమటి సతీష్, గూడెపు పాండు, గూడెపు పరమేశ్, గజ్జెల్లి రవి, బాలెంల అయోధ్య, బాలెంల మల్లేష్, పోలేపాక అబ్బులు, బాలెంల రాజు, గజ్జెల్లి క్రిష్ణ, డప్పు యాదగిరి, బాలెంల బాబురావు, డప్పు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్ మార్చి 17 ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్మెంట్ అయిన అంగన్వాడి టీచర్లకు,ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడి ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాధర్నాలో భాగంగా వంట, వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థలో 50 సంవత్సరాల నుండి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించి దేశ ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, పీఎం శ్రీ పథకం ఎన్ ఈ పి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపే ప్రయత్నాలు



చేస్తున్నాయని, వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలు చేసే విధంగా ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయని,అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉన్నందుఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ, సునీత,వసంత, ఉమా, పద్మ, ప్రమీల, షాహిదా,రుక్మిణి, కళ్యాణి, మంజుల,లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 329 ర్యాంక్

### -కవిత ఎంపిక పట్ల పలువురు హర్షం

*మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త*



టీజిపిఎస్సి సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ అఫీసర్ గ్రేడ్ వన్, టూ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి రామచంద్రరెడ్డి స్మారక గ్రంధాలయంలో చదివిన మేఘవత్ కవిత రాష్రయిలో 329వ ర్యాంక్, ఎస్టీకేటగిరిలో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి ఉద్యోగానికి ఎంపికైంది. ర్యాంక్ సాధించడం పట్ల బంజారా ఉద్యోగులసంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరథనాయక్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

*తిరుమలగిరి మార్చి 17 ప్రభాతవార్త.*

తిరుమలగిరి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా సిహెచ్ వెంకటేశ్వర్లు సోమవారం బాధితులు చేపట్టారు. ఈయన గతంలో మునుగోడులో పని చేశారు నల్గొండ విఆర్ నుంచి తిరుమలగిరి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తూ.. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా వ ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీ సుకుంటామని తె లిపారు.



# ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

...జెర్రిపోతుల ధనుంజయగౌడ్

**చండూరు,17మార్చి,ప్రభాతవార్త:** అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ,అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు.సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో చండూరు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ధనుంజయగౌడ్ మాట్లాడుతూ ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారిగా పోరాటాలు నిర్వహించినా స్పందించలేదని అన్నారు.ప్రభుత్వం వెంటనే వారి స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.18వేల ఫిక్స్‌డ్ వేతనం ,పని భారం తగ్గించాలని,పెండింగ్‌లో ఉన్న అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని,ప్రమాదబీమా,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం,హెల్త్ కార్డులు,జాబ్ చార్జ్ విడుదల తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో



సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య,ఆశవర్కర్స్ యూనియన్ చండూరు మండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి,కట్ట పద్మ, విజయలక్ష్మి, నాగమణి, పరమేశ్వరి, రోజా, లలిత, సుమలత, వేదవతి, నాగమణి, జ్యోతి, జయమ్మ, లక్ష్మి, దుర్గ, స్వప్న,భవాని,రాణి,పద్మ,అలివేలు,సుజాత,సంతోషి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి

...వాసిపాక ముత్తిలింగం

**నాంపల్లి,17మార్చి,ప్రభాతవార్త:** ఎండిన వరి పంట పొలాలకు నష్ట పరిహారం ఎకరానికి రూ.30వేలు ప్రభుత్వం చెల్లించాలని కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం అన్నారు.సోమవారం నాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం పల్లెటి యాదయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ముత్తిలింగం మాట్లాడుతూ ఎండిన వరి పంట పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ప్రైవేటు అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటపొలాలు ఎండిపోవడంతో రైతులు ఆంధోళన చెందుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామాలలో వ్యవసాయ,రెవెన్యూ అధికారులు సందర్శించి పంటలవారిగా రైతులకు నష్టపరిహారం అంచనావేసి,వరి పంటకు రూ.30వేలు,మిర్చికి రూ.40 వేలు చెల్లించాలని,అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు.అదేవిదంగా నష్ట పోయిన రైతులందరికీ ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని కోరారు.అనంతరం తెలంగాణ రైతు సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా అందుగుల రాములు,కార్యదర్శిగా పల్లేటి వెంకటయ్య,ఉపాధ్యక్షులుగా దండిగా శంకరయ్య,సహాయ కార్యదర్శిగా వాసిపాక ముత్తయ్యతోపాటు మరో ఆరుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,వ్య.కా.స జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య,సైదులు,ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి ఆపరేషన్

### ...కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్

*నాంపల్లి,17మార్చి,ప్రభాతవార్త:*



నాంపల్లి మండలంలో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిభిరాలను ప్రారంభించి వందల మంది పేద ప్రజలకు ఉచితంగా కళ్లజోడు అందించడంతోపాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్‌లు చేయిస్తున్నారు.ఇందులో భాగంగా సోమవారం మండలంలో ఐదవ విడత ఉచిత క్యాంపులో పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ అవసరమైనవారికి కంటి శస్త్ర చికిత్స కోసం హైద్రాబాద్ పంపించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టౌన్ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య,మాజీ అధ్యక్షులు కొమ్ము భిక్షంటిపి గౌరారం ,మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ కలకొండ దుర్గయ్య,మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి,కోరె కిషన్,యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక నాగరాజు,పాల్గొన్నారు.

## గుట్టపై అగ్నిప్రతిష్ట హోమం

**చింతపల్లి,17మార్చి,ప్రభాతవార్త:** చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ గోడ కొండ్ల శ్రీ వెంకటేశ్వరస్వామి గుట్టపై బ్రహ్మోత్సవ కార్యక్రమాల సందర్భంగా రెండవరోఉ సోమవారం మండపారాధన, ధ్వజా రోహణం, గరుడ మర్ధ ప్రసాదం, అగ్నిప్రతిష్ట హోమం,భేరి పూజ,ఘర్షణ



సుదర్శన ఇష్ట హోమం కార్యక్రమాలు వేదమంత్రోచ్ఛరణలతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా గుట్టపై ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిలాడింది. గుట్టపై బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో ఆలయ కమిటీ నిర్వాహకులు చేపడు తున్నారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించ నున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్,మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్,మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్,మాజీ జెడ్పీటిసి మాస మంజుల భాస్కర్,చంటి శేఖర్,శ్రీ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ గోపాల్,మద్దెల కృష్ణగౌడ్, కోడిదూటి జంగయ్య,చంటి శేఖర్,ఊరే యాదయ్య,బాణాల రంగాచారి,వేద పండితులు డేరం భాస్కర్ శర్మ,మొకిరాల శ్రీకాంత్‌శర్మ, కాటూరి శ్రీనివాస చార్యులు, మంచన హరిబాబు,గణశ్యాం పాండే ,తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

..పద్మచారి

*చింతపల్లి,17మార్చి,ప్రభాతవార్త:*



పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కురంపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాద్యాయులు పద్మాచారి అన్నారు. సోమవారం కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ,భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాదలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు శ్రీధర్,విజయలక్ష్మి,పావన లక్ష్మి,విజిత,భీష్మచారి,వెంకటయ్య,నారాయణ, సులేమాన్,తస్లీమ్,విద్యార్థులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*మునుగోడు,17మార్చి,ప్రభాతవార్త:*



మండలంలోని రావిగూడెం గ్రామానికి రెడ్డిమల్ల వెంకటేష్(డాటర్ఆఫ్) విద్యాన్షకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరైన రూ.11.500 చెక్కును సోమవారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు లబ్దిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సిఎం సహాయ నిధి పేదలకు వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుత శ్రవణ్‌కుమార్,వరికుప్పల వెంకన్న, తీగల స్వామి,గుర్రం వెంకటయ్య,గుర్రం ఎల్లయ్య,గుర్రం చిన్న వెంకటయ్య, ఎంపల్ల లతీఫ్,గ్రామ పెద్దలు,యువకులు, పాల్గొన్నారు.

## నాణ్యత లోపించిన రోడ్డు నిర్మాణ పనులు

..పిఆర్ డిఈకి ఫిర్యాదు

*చండూరురూరల్,17మార్చి,ప్రభాతవార్త:*

సిఆర్‌పి నిధులచే పుల్లెంల నుండి బోడంగిపర్తి వరకు బిటి రోడ్డుకు రూ.3కోట్ల 15 లక్షలు నిధులు గత ప్రభుత్వంలో మంజూరు కాగా,అట్టి నిధులతో పనులు 3 నెలల క్రితం ప్రారంభమయ్యాయి. పుల్లెంల నుండి బోడంగిపర్తి వెళ్లే రోడ్డులో పుల్లెంల గ్రామానికి ఆనుకొని చెరువు (మాసన్నకుంట)పై రోడ్డుకోసం కట్టను పగులగొట్టి మళ్లి మట్టి పోసి రోడ్డు వెడల్పు చేయాలి. కానీ కట్టను వెడల్పు చేయకుండా కట్టపై మట్టి పోసి



రోలర్‌తో తొక్కించి పనులు వారి ఇష్టం వచ్చినట్టుగా చేస్తుండటంతో గ్రామస్తులు సోమవారం పిఆర్ డిఈకి ఫిర్యాదు చేశారు.

## ఈ నెల 23 వరకు రేషన్ బియ్యం

...మాచన రఘునందన్

*చింతపల్లి,17మార్చి,ప్రభాతవార్త:*

ప్రజా పంపిణి మార్చి నెల గడువును 23వ తేదీవరకు పొడగించడబడిందని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.షెడ్యూల్ ప్రకారం రేషన్‌కు గడువు 17వ తేదీ ఉండగా, కొన్ని మండలాల్లో పలు రేషన్ షాపులకు ఇంకా స్టాక్ చేరనికారణంగా ప్రజా పంపిణీ



గడువు మరో 6 రోజులు పెంచడం జరిగిందని ఆయన వెల్లడించారు.లబ్దిదారులు పోర్టబిలిటీ సౌకర్యంతో వారికి నచ్చిన చోట తీసుకున్నప్పటికీ ఇంకా పలు ప్రాంతాల్లో రేషన్ స్టాక్ చౌక దుకాణాలకు చేరాల్సిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో పలు జిల్లాలతోపాటు నల్లగొండకు కూడా రేషన్ గడువును ఈ నెల 23 వరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు.కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గణిత శాఖ ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 17

మహాత్మా గాంధీ యూనివర్సిటీ,సైన్స్ కళాశాలలోని గణిత విభాగం మరియు ఎంటిటిఎస్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణ కార్యక్రమానికి నేషనల్ బోర్డ్ ఫర్ హయ్యర్ మ్యాథమెటిక్స్ ఆర్థిక సహకారం అందిస్తుంది.అన్ని రాష్ట్రాల నుండి డిగ్రీ సెకండ్ ఇయర్ చదివే విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వడపోత చేయగా 51 విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ యువత ఎప్పుడైతే క్రమశిక్షణ,జ్ఞానం పొందడం, ఇతరులకు సహాయం చేయడం మరియు ఇవన్నీ మన వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడటంలో మనకు స్పష్టత ఉండాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమ నిర్వహణకు తోడ్పడిన రిజిస్ట్రార్ అల్వాల రవి,హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేష్‌లను ప్రత్యేకంగా అభినందించారు.గణిత విభాగ అధిపతి డాక్టర్ మద్దిలేటి పసుపుల అధ్యక్షత వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు కళాశాల తరఫున అన్ని విధాల సహకరిస్తామని మరియు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశించారు.ఈ ఆరు



రోజుల శిక్షణ కార్యక్రమానికి గణిత శాఖ బిఓఎస్ డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి,కోఆర్డినేటర్‌గా మరియు డాక్టర్ సముద్రాల ఉపేందర్, స్థానిక కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారు.ఈ శిక్షణ కార్యక్రమానికి నిపుణులుగా ప్రొఫెసర్ సత్యనారాయణ రెడ్డి శివనాడార్ యూనివర్సిటీ ఢిల్లీ, ప్రొఫెసర్ సుకుమార్ ఐఐటి హైదరాబాద్, ప్రొఫెసర్ శివాజీ గణేషన్ ఐఐటి ముంబాయి పాల్గొంటారు.కార్యక్రమంలో గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్. డి. ఐమావతి, డాక్టర్ ఎ.శ్రీనివాస్,డాక్టర్.ఎన్. కిరణ్ కుమార్,డాక్టర్ రామచంద్రు, వివిధ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణతతో భేష్ అనిపించుకోవాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 17



రానున్న పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు అత్యధిక మార్కులు సాధించి పైచదువులకు ప్రోత్సాహకాలను పొందాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య విద్యార్థులకు సూచించారు.సోమవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినటువంటి పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి వందకు వందశాతం ఉత్తీర్ణులై జిల్లాలోనే అత్యధికంగా ఉత్తీర్ణత శాతం సాధించి,పాఠశాలకు, తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు.వంద శాతం మార్కులు వచ్చిన విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ తరపున 10000/ రూపాయలను ప్రోత్సాహకంగా ఇచ్చి పై చదువుల కొరకు ఫౌండేషన్ ద్వారా సహాయం చేస్తామని పోత్సహించారు.అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు,పెన్నులు,పెన్సిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మేడి హరికృష్ణ



**చిట్యాల రూరల్, మార్చ్ 17, ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మేడి హరికృష్ణ సూచించారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో వార్షిక పరీక్షల సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. వెంకట్ రెడ్డితో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని, భవిష్యత్తులో ఈమార్కులు ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.స్వామి, ఎ.నాగయ్య, షేక్ లతీఫ్, యస్. సైదులు, పి. కృష్ణమూర్తి, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ నూతన ఏవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.సాహస్

మర్రిగూడ,17మార్చి,ప్రభాతవార్త:



మర్రిగూడ నూతన వ్యవసాయ అధికారిగా ఎం.సాహస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సూర్యాపేట జిల్లాలో ఏఈవోగా పని చేశారు.ఇటీవల టిజిపిఎస్‌సి పరీక్షలో అగ్రికల్చర్ అధికారిగా ఎంపికయ్యారు. ఇక్కడ పని చేసిన ఏవో హేమలత దేవరకొండకు బదిలీ అయ్యారు.

## ఎన్ఎంఎంఎస్ విధానం రద్దు చేయాలి

...నారి ఐలయ్య



చింతపల్లి,17మార్చి,ప్రభాతవార్త:

ఉపాధిహామీలు ఎన్ఎంఎంఎస్ విధానం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు.సోమవారం చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి ,ఉపాధిహామీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో నెట్ సరిగ్గా పనిచేయకుంటే ఆరోజు కూలీల శ్రమ వృధా అవుతుందని ,అలా కాకుండా ఉండాలంటే కూలీలందరికీ మాస్టర్ రాసి హాజరు వేయాలని,అదేవిదంగా.ఎన్ఎంఎంఎస్ క్యూబిక్ మీటర్‌ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం పని ప్రదేశంలో కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఉపాధి కూలీలకు కొత్తగా జాబ్ కార్డులు ,పని ప్రదేశంలో టెంట్,నీరు,మెడికల్ ,తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు.పెండింగ్‌లో వేతనాలు ఉన్నాయని,15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉందని,దాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యులు కుంబాలపల్లి ఆనంద్,జిల్లా సహాయ కార్యదర్శి ఉడుకుండ్ల రాములు,చింతపల్లి మండల కార్యదర్శి పోలె యాదయ్య,కృష్ణయ్య,జాజుల వెంకటమ్మ,యాచారం యాదమ్మ,ముత్తమ్మ, కానుగుల రాములు,ఆరకంటి లాలయ్య,ఏర్పుల మైదయ్య,నిడుదొడ్డి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.




## గర్షకోటి సావిత్రమ్మ దశదిన కర్మలో పాల్గొన్న గాజుల సుకన్య శ్రీనివాస్

నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 17



నకరేకల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఘర్షకోటి సైదులు మాతృ మూర్తి అయిన ఘర్షకోటి సావిత్రమ్మ దశదిన కర్మ లో పాల్గొని నివాళు లర్పించిన. నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన రైతు కూలి సంఘం సీనియర్ నాయకులు చిటూరి సోమయ్య దశదినకర్మ లో పాల్గొని నివాళులర్పించిన. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

## గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 17




మండలంలోని బెండల్ పహాడ్ బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వంగాల సైదులు అనారోగ్య కారణంగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసు కున్న నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి,నార్కట్‌పల్లి మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సోమవారం ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వైద్య ఖర్చులు ఇతర అవసరాల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ మనోధైర్యాన్ని కల్పించారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి మాజీ ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య,బెండల్‌పహాడ్ మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, నాయకులు వంగాల రామదాసు, జలెందర్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పామనగుండ్ల వాసికి హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్ ఉద్యోగాలు

కట్టంగూర్, మార్చి 17, ప్రభాతవార్త



తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామక పరీక్ష తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 581 సంక్షేమ వసతి గృహాల అధికారుల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను టీజీపీఎస్సీ సోమవారం వెల్లడించింది. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన గుజ్జుల శంకర్ రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 300 మార్కులకు గాను 198.4 మార్కులు సాధించి ఉద్యోగం పొందాడు. శంకర్ రెడ్డి పది సంవత్సరాలుగా నల్లగొండలోని పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఫిజిక్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు.

# ఈక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం

### మండల విద్యాధికారి అంబటి అంజయ్య

**కట్టంగూర్, మార్చ్ 17, ప్రభాతవార్త** భారదేశంలోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడం వివిధ రాష్ట్రాల్లో నివసించే ప్రజల మధ్య పరస్పర సంస్క్రతిక, వ్యవసాయ, విద్య సంబంధాలను కలిగి దేశంలోని పౌరులందరూ ఒకే దేశం అనే భావన పెంపొందించడానికి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అన్నారు. ఈ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి హర్యానా రాష్ట్రంతో జతచేయబడిందని అందులో భాగంగా సోమవారం ఈక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమం హర్యానా రాష్ట్ర సాంస్కృతిక, జానపద కార్యక్రమాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో నిర్వహించారు. ఈ పథకం ద్వారా రెండు రాష్ట్రాల మధ్య సంస్కృతిక, వారసత్వం, ఆచారాలు, సంప్రదాయాలను పరస్పరం తెలియజేసు కోగలుగుతారని ప్రధానో పాధ్యాయులు అంబటి అంజయ్య తెలిపారు. ఏడాది పొడవునా వివిధ కార్యక్రమములు నిర్వహించడం దీని లక్ష్యమని, భౌగోళిక సరిహద్దులను తగ్గించిన సాంకేతిక యుగంలో, మానవ బంధాన్ని మరింతగా పెంచుకోవడానికి జాతి నిర్మాణానికి వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సాంస్కృతిక మార్పిడి జరుగుతుందని దిని ద్వారా విద్యార్థులు నూతన విషయాలను




తెలుసుకుంటార న్నారు. విభిన్న భాషలు, వంటకాలు, సంగీతం, నృత్యం, థియేటర్, సినిమాలు హస్తకళలు, క్రీడలు, సాహిత్యం, పండుగలు, పెయింటింగ్, శిల్పం తదితరులు తదితర అంశాలలో తెలంగాణ, హర్యాన రాష్ట్రాలు పరస్పరంగా సహకరించుకుంటాయని, అందులో భాగంగానే విద్యార్థులు ప్రతిరోజు ఒక హర్యానా పదం నేర్చుకోవాల్సి ఉంటుంది ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హర్యాన రాష్ట్రం లోనిజానపద గేయాలు అక్కడ స్థానిక కళలపై నృత్య ప్రదర్శనను పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు. చూపరులను ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి.

## పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*కట్టంగూర్, మార్చి 17, ప్రభాతవార్త*




మండలంలోని దుగినల్లిలోని ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోమవారం షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాళా విభాగం ఏయస్ఐ సఫియ సుల్తానా మాట్లాడుతూ మహిళల, బాలికలల రక్షణరోసం జిల్లా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ఖిషీటీంఖి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల రక్షణకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు మంచి అలవాట్లను కలిగి ఉండాలని, తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి, హుస్సేన్ లు మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ , సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికులు వంటి అంశాలపై అవగాహన



కల్పించారు. ఎవరైనా ఆకతాయిలు బెదిరింపులకు పాల్పడితే సైబర్ క్రైమ్ నెం. 1930 కు గానీ పోలీస్ హెల్ప్ లైన్ 100కు గాని ఫోన్ చెసి తెలపితే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసు కళాబృందం వారిచే మహిళల రక్షణకు సంబం ధించి, రోడ్డు భద్రత గురించి, బాల్య వివాహాల నివారణకు సంబంధించిన వివిధ పాటలు పాడి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకట రమణ, ఉపాధ్యాయుడిని కరుణా దేవి, మురళయ్య, లలితా జ్యోతి, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, సలీం, లీలావతి, వెంకటకృష్ణ, పోలీసుశాఖ నుంచి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*కట్టంగూర్, మార్చి 17, ప్రభాతవార్త*



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కట్టంగూర్ లో ఆశ వర్కర్లు ధర్నా నిర్వయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/ ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ గుగులోతు ప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, యూనియన్ మండల అధ్యక్షులు చౌగోని ధనలక్ష్మి, యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి, శోభ, పుష్పాంజలి, రేణుక, అనిత, సునీత, జ్యోతి మంగమ్మ, పార్వతమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

### ...మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**కొండమల్లేపల్లి,17మార్చి,ప్రభాతవార్త:** యువత స్వయం శక్తితో ఎదగాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తీక్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంటును ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, కేసాని లింగారెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, ఇస్లావత్ అభిషేక్, రమావత్ రమేష్ నాయక్, కావాటి వెంకటేష్, పంది హరికృష్ణ, పిల్లి పరమేష్, ఎటెల్లి రాంబాబు, షేక్ ఇస్మాయిల్, తరి గోవర్ధన్, కొమ్ము ఉదయ్, కొర్ర భీమా, జిగ్రు బావోజీ , తదితరులు పాల్గొన్నారు.




## గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 17*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ విజయ్

*నల్గొండ ప్రభాతవార్త మార్చి 17*



తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు ఫంక్షన్ సోమవారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో రాష్ట్ర గవర్నర్ జిస్టు దేవ్ వర్మ చేతులు మీదుగా నల్గొండ జిల్లా ఆంధ్ర జ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ మూచర్ల విజయ్ గౌడ్ కు అవార్డు మరియు నగదు పురస్కారాన్ని అందజేశారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ 20 24 ఆగస్టు 19 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ వార్త చిత్రాలకు గాను (బెస్ట్ న్యూస్ పిక్చర్) అవార్డు దక్కిందని ఈ అవార్డును గవర్నర్ చేతులు మీదుగా అందుకోను చాలా ఆనందంగా ఉన్నది అన్నారు గతంలోనూ పలు ఉత్తమ అవార్డులు అందుకొని అందరి ప్రశంసలు పొందడం జరిగిందన్నారు ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా ఉత్తమ చిత్రాలు తనకు గుర్తింపును తెచ్చాయని ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు అభినందించారు

# ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

## జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు





*గరిడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :*

ఆర్య వైశ్యులు ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు కోరారు. గరిడేపల్లిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉండి ప్రతి రంగంలో తమ దైన శైలిలో ముందుకెళ్లి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించినప్పటికీ కొన్ని అడ్డంకులతో నిర్మాణ పనులు జరగలేదని ఆ స్థలానికి ఉన్న అడ్డంకులను తొలగించి నూతన కార్యాలయ భవన నిర్మాణం కోసం జిల్లా ఆర్యవైశ్యుల సహకారంతో కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో జిల్లా ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల కమిటీలను త్వరలోనే వేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆర్యవైశ్య సంఘంలో సభ్యత్వం లేని వారు సభ్యత నమోదు చేసుకోవాలని దీనికోసం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులతో సమావేశాలు నిర్వహించి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమాజంలోని అభివృద్ధిలో ఎంతో కొంత భాగస్వామ్యాన్ని అందిస్తున్న ఆర్యవైశ్యులు తమ సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టి సహకరించాలని ఆయన కోరారు. వచ్చేనెల 13న జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని కోదాడులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని ఆర్యవైశ్య కుటుంబాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతగిరి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయాల్లో రాణించేందుకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఆర్యవైశ్యుల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉన్నప్పటికీ రాజకీయంగా పోటీలో నిలిచిన సమయంలో అన్ని విభేదాలను పక్కకు పెట్టి ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు. రానున్నది ఎన్నికల సంవత్సరమని స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో ఏప్రాంతంలోనైనా ఆర్యవైశ్యులు రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోటీలో నిలబడితే ఆ ప్రాంతంలోని ఆర్యవైశ్యులు అందరూ సంఘటితంగా ఏర్పడి గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. రాజకీయ ఉన్నత పదవులు సాధించటం ద్వారానే సంఘం అభివృద్ధి చెందుతుందని, ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు చేయూత అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సామాజిక సేవ చేసేందుకు రాజకీయ పార్టీలు పదవులు ఒక వేదికగా నిలుస్తాయని, అటువంటి వేదికలను ఆసరాగా చేసుకుని రాజకీయంగా ఆర్య వైశ్యులు మరింతగా ఎదగాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కార్యవర్గంలో గరిడేపల్లి మండలానికి చెందిన 14 మందికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కార్యవర్గంలో పదవులు పొందిన వారికి జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, నడిగూడెం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నూనె నాగన్న, గరిడేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఓరిగంటి శ్రీనివాస్, ముచ్చర్ల గోపాలకృష్ణ, గుంటూరు రాము, తాటికొండ లక్ష ్మణ్, పైడిమర్రి నరసింహారావు, గోరంట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు గెల్లి సతీష్ కుమార్, వీరమల్ల రమేష్, ఓరుగంటి వీరస్వామి, గోరంట్ల సురేష్, కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్, బూరుగు శంకర్, కందిబండ కృష్ణమూర్తి, వీర వెల్లి శ్రీనివాస్ తో పాటు స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి పెద్దబాబు, గందె శ్రీనివాస్, నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు టిఎన్ స్వామి, గోల్ల సుధాకర్, ఈగ శ్రీనివాస్, కొత్త వెంకటేశ్వర్లు, పి వి టి, రాచకొండ శ్రీనివాస్ రావు తో పాటు పలువురు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సాధన పై సిపిఎం పార్టీ ఇంటింటి సర్వే



*మునగాల మార్చి 17 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల సాధన కై సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమం లో భాగంగా మునగాల మండల కేంద్రంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం మునగాలలో అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ నాయకులు దేవవరం వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అట్టహాసంగా ప్రారంభించి మధ్యలో అసంపూర్తిగా వదిలేసి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తుందన్నారు. ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఈ ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి ఇంటి స్థలం ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే పంచాలని డిమాండ్ చేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇండ్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి నేటికీ సంవత్సరం దాటుతున్న కూడా అతిగతి లేదని అన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని వృద్ధాప్య పెన్షన్లు లేని వారికి కొత్తగా పెన్షన్లు ఇస్తామని పెన్షన్లు పెంచుతామని భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని అనేక రకమైన వాగ్దానాలు చేసి నేటికీ ఏ ఒక్క హామీ కూడా అమలు జరగలేదన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసా కూడా నేటికీ పూర్తిగా అమలు జరపలేదని అన్నారు. పై సమస్యలన్నింటి పరిష్కారం కొరకు మార్చి 26వ తారీఖున సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొనవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న గడ్డం వినోద్ ఇటికాల వెంకులు నెమ్మది రాములు సిరక్వాంగి కోటయ్య మిట్టగనపుల వెంకయ్య డాకూరి బంగారమ్మ పెదమర్తి ఎల్కమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రజ్ఞా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



*మునగాల మార్చి17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రజ్ఞ హైస్కూల్లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలకు కరస్పాండెంట్ కాంసాని. కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాల్యంలో పాటించిన క్రమశిక్షణ మీదనే ఆధారపడి ఉంటుంది అని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే చదువు ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల కష్టంతో కాకుండా ఇష్టంతో విద్యను అభ్యసించాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. ఉన్నత ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రులకు గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ పాత్రలను చక్కగా పోషించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కీర్తి రెడ్డి, విద్యాశాఖ మంత్రిగా చరణ్ తేజ, జిల్లా కలెక్టర్ గా మున్ని మేఘన, శాసనసభ్యులుగా పవన్, జిల్లా విద్యాశాఖ అధికారిగా వాగ్దేవి రెడ్డి, తహసీల్దారుగా హర్షద్, మండల విద్యాధికారిగా వినీతారెడ్డి, ఎంపీడీవో గా రోహిత్ తదితరులు తమ పాత్రలను చక్కగా పోషించారు.

## సెక్యులర్ భావాలతో సిపిఎం ఇఫ్తార్ విందు



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 17, ప్రభాతవార్త :*

సిపిఎం పార్టీ సెక్యులర్ విధానాలతో ముందుకు వెళు తుందని మైనార్టీ సంక్షేమం కోసం కృషి చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారం పాండు అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉస్మా నియా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం ఆయ న మాట్లాడుతూ దేశంలో అన్ని మైనార్టీల హక్కుల కోసం సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమాలు చేసిందన్నారు. మండే ఎండల సైతం లెక్కచేయకుండా ఉపవా స దీక్ష చేస్తున్న ముస్లిం సోదరు లను అభినందించి రంజాన్ మాస పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి పల్లె వెంకట రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సే న్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షు లు శీలం శ్రీను, పట్టణ కమిటీ సభ్యులు చిన్న వీరమల్లు, తురక వీరయ్య, రేపాకుల వీరస్వామి చింతకాల పర్వతాలు, రేపాకుల మురళి, పంగా వెంకటి, మన్సూర్ అలీ సయ్యద్ రఫీ, బాజీ ఉల్లా , అజీజ్ పాషా, సైదా, గయాజ్ బిక్కన్ , షఫీ ఇతర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు.

*కోదాడ, మార్చి 17, ప్రభాతవార్త:*



కోదాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య, సంస్కృతిక పోటీలు ఆత్మీయతకు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం మైదానంలో నడుస్తున్న క్రీడా సాంస్కృతిక పోటీలను వారు పర్యవేక్షి ంచి మాట్లాడారు. భారతదేశ చరిత్రలోనే కోదాడ లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలు నిర్వహించడం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి ఆరుపదుల వయసు దాటినా యువకుల మాదిరిగా క్రీడల్లో పాల్గొనేందుకు భారీగా క్రీడాకారులు తరలివచ్చారన్నారు. క్రీడలు శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కాగా సోమవారం క్యారమ్స్ చెస్ టెన్నికాయిట్ షటిల్ నడక పోటీలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి. మంగళవారం మధ్యాహ్నం వరకు ఫైనల్స్ ముగించుకొని బహుమతి ప్రధానోత్స కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి బొల్లు రాంబా బు, యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్ రావు, భ్రమరాంబ, రఘు, ఓరుగంటి రవి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావం తో పనిచేయాలి

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి17,ప్రభాతవార్త:*

విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల లో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని హుజూర్‌నగర్ ఏంఈవో భూక్య సైదానాయక్ అన్నారు. సోమవారం అమరవరం గ్రామంలోని మండలపరిషత్ పాఠశాల వార్షికోత్సవాన్ని, స్పోర్ట్స్‌డే ని పాఠశాల హెచ్‌ఎం శానం గోవర్ధన్ అధ్యక్షత న ఘనంగా నిర్వహించారు. ఏంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే ఆటపాటలల్లో నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపకరిస్తాయని చెప్పారు. విద్యార్థుల నైపుణ్యం వెలికితీయడంలో క్విజ్ , ఆటల పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, అంకితభావం, పట్టుదల వల్లే జిల్లాలో ఉత్తమపాఠశాల గా అమరవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిలిచిందన్నారు. మండల నోడల్‌ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్‌హెచ్‌ఎం పెనుగొండ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య, ఆహ్లాదకరమైన వాతావరణం , నాణ్యమైన మధ్యాహ్నా భోజనం, చదువుతో పాటు ఆటలు , సాంస్క ృతిక కార్యక్రమాలు అందిస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని కొనియాడారు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్క ృతి కార్యక్రమాలు అందరిని అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎం జహార్ అలం, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ వజ్రమ్మ, విజయకుమార్, పురుషోత్తమరావు, సోమశేఖర్, నాగరాజు, పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై అవగహన

*మాడుగులపల్లి, మార్చి 17(ప్రభాతవార్త*

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ సంఘాల(వివో ) అధ్యక్షురాండ్లకు, గ్రామసంఘం అసిస్టెంట్(వివిఎ )లకు మండల మహిళా సమాఖ్య సామాజిక బాధ్యతలో భాగంగా మానవ అక్రమ రవాణా పై మండల ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ఉద్యోగలు ఇప్పిస్తామని,ప్రేమిస్తున్నమాని,మోడలింగ్ అవకాశాలు ఇప్పిస్తామని,సినిమా చాన్స్ లు ఇప్పిస్తామని ఇంకా అనేకరకలుగా మనుషులను మనుషులను అక్రమంగా తరలిస్తూ అవయవాల మార్పిడి జరుగుతుందని డ్రగ్స్ , సైబర్ నేరాలపై అవగాహన పెంచేవిధంగా మండల పరిధిలోని వివిఏ లు మరియు గ్రామసంఘం అధ్యక్షురాండ్లు మీ గ్రామంలో సామాజిక బాధ్యత గా తీసుకుని అవగాహన కల్పించాలని భారతీయ న్యాయ



సంహిత సెక్షన్ 96 గూర్చి వివరించాలని తెలియజేశారు ఈ సదస్సులో మహిళా పోలీస్ ఆసిఫా ,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి కార్యదర్శి సుశీల, ఓబీ జానీ బేగం,సీసీ లు నాగయ్య,సైదులు,స్వాగత్ రావు స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ ఉమా మహేశ్వరి, ఎమ్ ఎమ్ ఎస్ అకౌంటెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

## -మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త*

విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం, పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులుధీరావత్ ధర్మానాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని ఉపాధ్యాయులను అభినందించారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు జాగ్రత్తగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోపించాలన్నారు. మండల విద్యాధికారిబాలునాయక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులై ఉన్నత విద్యనభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కష్టపడాలన్నారు. అనంతరం విద్య, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు




సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టిఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, పాఠశాల ఎపిసి చైర్మన్ భవాని, ఉపాధ్యాయులుఉపేందర్, ముంతాజ్, తావుర్యా, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, వెంకటరణారెడ్డి, బెలిరాణి, వినోద్,కాంతయ్య, పద్మావతి,కరుణాకర్, జానయ్య, జంగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె ప్రభావిత కేంద్రాల వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తా

### ప్రాజెక్టు అధికారి మమత.

*మిర్యాలగూడ.మార్చి 17 ప్రభాతవార్త*

• మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సిఐటియు అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నందున ఆయా కేంద్రాల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రేఖల మమత అన్నారు. సోమవారం ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ని 119 అంగన్వాడీ కేంద్రాలలో 75 కేంద్రాలు సమ్మెలో పాల్గొన్నాయని సమ్మె ప్రభావం లబ్ధిదారులపై పడకుండా సమ్మె అనంతరం ఆయా కేంద్రాలకు టి హెచ్ ఆర్ రూపంలో పౌష్టికాహారం ఇంటికి వెళ్లి ఇవ్వాలన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని దీప్తి స్కూల్ 2010-11 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 15 సం.రాలు క్రితం జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల మధుసూదన్‌రెడ్డి, ఉష్రీ, మౌనిక, అరుణ, జ్యోతి, రజిత, మాధవరెడ్డి, సుభాష్‌రెడ్డి, సందీప్, హరీష్, ఉపేందర్, సురేష్, శ్రీను, నరసింహ, శ్రీకాంత్ తదితరులున్నారు.

## చిన్నకొండూరులో ఉచిత మెగా పశువైద్య శిబిరం

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో పివి.నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఐసిఏఆర్-ఎఐఎస్‌పి, పశుసంవర్ధక శాఖ జిల్లా సహకారంతో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 350 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, చూడి పరీక్షలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల శాస్త్రవేత్త డా॥వెంకటరమణ, డా॥కల్యాణి, డా॥గోపాల్, డా॥విశ్వేశ్వర్, డా॥రమేష్, పశువైద్యాధికారులు డా॥పృధ్వీ, డా॥శ్రీధర్‌రెడ్డి, డా॥వెంకన్న, డా॥రామచంద్రరెడ్డి, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని దీప్తి స్కూల్ 2010-11 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 15 సం.రాలు క్రితం జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల మధుసూదన్‌రెడ్డి, ఉష్రీ, మౌనిక, అరుణ, జ్యోతి, రజిత, మాధవరెడ్డి, సుభాష్‌రెడ్డి, సందీప్, హరీష్, ఉపేందర్, సురేష్, శ్రీను, నరసింహ, శ్రీకాంత్ తదితరులున్నారు.

## ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల రైతుల అరెస్టులు సరికాదు

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితుల అక్రమ అరెస్టు హేయమైన చర్య అని ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగం భూ నిర్వాసితుల కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి ఖండించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ట్రిపుల్ ఆర్ భూ బాధిత రైతులు చేస్తున్నారన్న అపోహతో పోలీసులు ముందస్తుగా సంగారెడ్డి, గజ్వేల్ భూ నిర్వాసిత రైతుల ఇండ్ల మీదికి వచ్చి ఎలాంటి సమాచారం లేకుండా భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. రైతులు అధైర్య పడొద్దన్నారు. రైతుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, జాల వెంకటేశం యాదవ్, ఔశెట్టి పాండు, అనిల్ తదితరులున్నారు.




## వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో వీరే స్టేట్ ర్యాంకర్స్

*త్రిపురారం. ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సోమవారం విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన పొనుగోటి హరీష్ (121), మండలంలోని నడిమి తండ గ్రామానికి చెందిన మేఘావత్ కవిత (329)లు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. పొనుగోటి హరీష్ కు 300 మార్కులకు గాను 199.16 మార్కులతో రాష్ట్రస్థాయిలో 121 ర్యాంకు, జోన్ స్థాయిలో 37వ ర్యాంకు సాధించగా మెగావత్ కవిత రాష్ట్రస్థాయిలో 329 వ ర్యాంకు సాధించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వీరు రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు సాధించడం పట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ర్యాంకర్లు మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, కృషి, ప్రత్యేక కార్యాచరణతో పరీక్షలకు సన్నద్ధం కావడం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు.

## ఘనంఘా వీడ్కోలు సమావేశం సెలబ్రేషన్స్

*.మాడుగులపల్లి, మార్చి 17(ప్రభాత వార్త*



మండలం లోని పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తి చేసుకొనున్న విద్యార్థిని, విద్యార్థులకు, తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విడుకోలు పార్టీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల కళా ప్రాంగణం లో నృత్య ప్రదర్శన,పాటల పోటీలు, డాన్సల తో అలరించినట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మా రెడ్డి, వెంకటేశ్వర్లు,సతీష్, కోటి రెడ్డి,శ్రీనివాసులు పి డీ రవీందర్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాల ఉపాధ్యాయులకు, కన్న తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని మాట్లాడారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ.మార్చి 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సుమారు నాలుగు ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ప్రజావాణిని ప్రతి ఒక్కరు సదినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం నిర్వహించిన రెండో ప్రజావాణి సందర్భంగా తక్కువ ఫిర్యాదులు అందాయని, వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణిలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. గీతావాణి, ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆఫీసర్లు మమత, ఎన్. చంద్రకళ, హార్టికల్చర్ ఆఫీసర్ ఎస్కె నసీమ మెహరిన్, ఎంఎఓ డి. సైదానాయక్, సిటిపిఓరుదుల, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ డిఇఇలు ఎంబి బేగ్, పాపారావు, ఎండి. అహ్మదుల్లా, ఎండి.అన్వర్, ఎఇఇ మానస, విద్యుత్ సబ్ ఇంజనీర్ జి.నవీన్, ఎంఇఓ ఎల్. బాలునాయక్, మునిసిపల్ శబాజ్ లు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై వినతి పత్రం



*గరిడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :*

మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యలపై మండల సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి పెండెం నాగమణికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం పార్టీ పిలుపు మేరకు అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకోబు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంతోకాలంగా పరిష్కారం చేయకుండా ఉన్న పలు సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి ఆయన తీసుకెళ్లారు. గ్రామంలో ప్రధానంగా గ్రామ మధ్యలో కాలవ ఉండటం దానిలో డ్రైనేజీ మీరు మొత్తం కలలోకి రావడంతో చుట్టుపక్కల ఉన్న ఇండ్లవారికి దుర్వాసన వస్తుందని, స్థానికంగా 11 కెవి విద్యుత్ లైన్ గ్రామాల్లోని సుమారు 20 మందికి చెందిన గృహాల మీదుగా ఉండటంతో గాలి వాన వచ్చినప్పుడు పిడుగులు పడిన సందర్భాల్లో వైర్లు తెగి ఇళ్లపై పడే అవకాశం ఉందని ఈ ప్రమాదాన్ని గుర్తించి అధికారులు గ్రామ శివారు నుంచి 11 కెవి విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గ్రామంలో ఉన్న అర్హులైన నిరుపేదలందరికీ జాబ్ కార్డులు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీరస్వామి, పెంటయ్య, ప్రమీల, వెంకమ్మ, బిక్షం, పాపమ్మ, అమీనా, సైదమ్మ, కిరణ్, చంద్రకళ, పద్మ, వెంకటరమణ, పెంటమ్మ, మేరమ్మ, లక్ష్మి మ్మ, అగ్నిసు, అహ్మద్ బి, అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. మార్చి 17 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి మ్మ చెంచులక్ష్మి మ్మ సమేత శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహకార సంఘాన్ని మంజూరు చేయాలి

*గరిడేపల్లి, మార్చి 17, ప్రభాతవార్త :*



మండలంలోని తాళ్ల ముల్కాపురం రెవిన్యూ గ్రామానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ ం ం జూ ం ం చే య ా ల ం ట ా సోమవారం గ్రామస్తులు, రైతులు సీఈఓ కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. గతంలో తాళ్ల మల్కాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో మల్టీపర్పస్ వ్యవసాయ సహకార సంఘం ఉండేదని కొన్ని కారణాలతో 1980 సంవత్సరంలో రాయిని గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విలీనం చేశారని తెలిపారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని దీనిని దృష్టిలో పెట్టుకుని తాళ్ల మల్కాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సహకార బ్యాంకు ఏర్పాటు చేయడం ద్వారా సంఘంలో నూతన పాలకవర్గం సిబ్బంది పనిచేసే అవకాశం కలుగుతుందని దీంతోపాటు రైతులందరికీ ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. సహకార సంఘం ఏర్పాటు చేయుట ద్వారా గోదాం నిర్మించే అవకాశం ఉంటుందని తద్వారా ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో తాళ్ల మల్కాపురం గ్రామానికి చెందిన రైతులు రాతికింది అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్, అంజయ్య గౌడ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వీడ్కోలు సమావేశంలో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



*నేరేడుచర్ల మార్చి 17 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు పదవ తరగతి విద్యార్థులు తమ తమ అనుభవాలను ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విషయాలను ఉపాధ్యాయుల పట్ల తాము ఎంతో క్రమశిక్షణతో మంచి విద్యాభ్యాసాన్ని పొందినామని తెలిపారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ జరగబోవు 10వ తరగతి పరీక్షల్లో 100!! ఫలితాలు తో పాటు మండల స్థాయిలో అగ్రస్థానంలో ఉండే విధంగా కష్టపడి మంచి ఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షి ంచారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించినసాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుమామిళ్ల శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు జిశ్రీదేవి, విశ్రీనివాసరావు జె శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి ఏ అశోక్ ఎన్ విజయకుమార్ సైదా బి నూర్జహాన్ పిడి శ్రీనివాస్ నెల్సన్ రాములు ఇందిరా తదితరులు పాల్గొన్నారు

## సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ ఐ రవీందర్సైబర్ నేరాలకు గురికావద్దు



*నేరేడుచర్ల మార్చి 17 ప్రభాతవార్త*

సైబర్ నేరగాళ్ల వల్ల ప్రతి ఒక్కరూ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ అన్నారు, సోమవారం ఆయన నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాల లో సైబర్ నేరాలు, మహిళల భద్రత, షీ టీమ్స్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సైబర్ నేరాలపై, మహిళల భద్రత, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపివివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలనిమెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు, సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించి అతివేగం ప్రయాణించ వద్దు అని అన్నారు వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు అనంతరం పోలీసు కళబృందం సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహనకల్పించారుఈ కార్యక్రమం లో మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ప్రిన్సిపల్ అనుకరణ,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య,గోపయ్య,చారి ,గురులింగం, నాగార్జున విద్యార్థినిలుపాల్గొన్నారు.

## వాటర్ మినీ ఫ్రిడ్జ్ ల బహుకరణ.

*మఠంపల్లి. మార్చి 17 ప్రభాతవార్త.*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి దేవాలయానికి హైదరాబాదుకు చెందిన ధాన్యాయి ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మనోజ్ కుమార్ సోమవారం ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయకుమార్ లకు కూల్ వాటర్ మినీ ఫ్రిడ్జు లను రెండు బహుకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు వేసవికాలం దృష్ట్యా చల్లని త్రాగునీరు అందించేందుకు ఫ్రిడ్జ్ లను బాహకరించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



*నేరేడుచర్ల మార్చ్ 17 ప్రభాతవార్త*

నేరేడుచర్లలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలం లో దాసారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మిర్యాలగూడ సుప్రియ డ్రెస్సెస్ సహకారంతో సుమారు పదివేల రూపాయల విలువలుగల దుస్తులను సోమవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సుప్రియ డ్రెస్సెస్ దుస్తులు అందజేయడం అభినందనీయం అన్నారు,లయన్స్ క్లబ్ సేవా మార్గంతో పనిచేస్తుందని విద్యా వైద్య రంగాల లూ నిరుపేదలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు, ప్రభుత్వము దాతలు అందజేస్తున్న సహాయక సహకారాలతో సక్రమంగా విద్యనభ్యసించి ఉజ్వల భవిష్యత్తు ఏర్పరచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ రాణి ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథం,ఉప్పాల లక్ష్మారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు చిలక రాజ్ శ్రీనివాస్ రమ్య తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో ఎంఆర్ పి ఎస్ దీక్షలు



*నేరేడుచర్ల మార్చి17 ప్రభాతవార్త*

ఎస్ సి వర్గీకరణ కు కట్టబద్ధత కల్పించేంతవరకు ఎలాంటి నియామకాలు చేపట్టవద్దని డిమాండ్ చేస్తూఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేరేడుచర్లలో సోమవారం నిరవధిక నిరసన దీక్షలు కొనసాగిస్తున్నారు, ఈ దీక్షలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరు మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య , ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య ఎం ఆర్ పి ఎస్ మాజీ మండల అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు నాయకులు కుర్రి నర్సయ్య, బరిగల సైదులు మహిళా సమాఖ్య నాయకురాలు యంజమూరి సరితా తదితరులు పాల్గొన్నారు,

## ఇందిరా పార్క్ ధర్నాను విజయవంతం చేయాలి

*గరిడేపల్లి మార్చి 17 ప్రభాతవార్త*



ఈనెల 21న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాను విజయం వంతం చేయాలని గరిడేపల్లి పట్టణ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సోమవారం జరిగిన పవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు పిలుపుమేరకు హైదరాబాదులో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యల సాధన కోసం పోరాటమే ఒక ఆయుధమని తెలిపారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యల ను ప్రభుత్వం గుర్తించే విధంగా ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాషా, మస్తాన్, నాగుల్ మీరా, శ్రీదేవి, భద్రమ్మ, లక్ష మ్మమ్మ, వెంకటమ్మ, భూలక్ష్మి మ్మ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

*రాజాపేట, మార్చి 17 ప్రభాతవార్త*



అన్ని రకాల సదుపాయాలు, అవసరమైనవి ఉచితంగా అందజేస్తూ ప్రతిభగల ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. సోమవారం మడిపాట కార్యక్రమంలో భాగంగా పలువురి పేరెంట్స్ ను ఆయన నేరుగా ఇంటికి వెళ్లి కలిశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వివరించారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని ఈ సందర్భంగా కోరారు. మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎమ్ఐఎస్ నాగార్జున, సిఆర్పి వెంకట్ రెడ్డి రాజపేట హరిజనవాడ పాఠశాల పరిధిలోగల బడి ఈడు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల గురించి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గారు తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులు అయినటువంటి పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, యూనిఫామ్స్, చక్కటి మధ్యాహ్న భోజనం రాగి జావా గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో బోధన జరుగుతున్న తీరును వివరించి ఒక్క పైసా ఖర్చు లేకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపడం ద్వారా నాణ్యమైన విద్యను పొందవచ్చని తల్లిదండ్రులకు తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

# పాడి రైతులను ఆదుకోవాలని డిమాండ్

*రాజాపేట,మార్చి 17 ప్రభాతవా ర్త*

భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం మదర్ డైరీ పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని పాలు లీటరుకు నాలుగు రూపాయలు ప్రభుత్వ ప్రోత్సాహకం అందించాలని నిరసన వ్యక్తం చేసారు. మండలంలోని ప్రజలు ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు పంట పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయి సకాలంలో పాల బిల్లులు రాకపోవడం వల్ల రైతులు నిత్యవసర వస్తువులు కూడా అప్పులు చేయవలసిన దుస్థితి ఏర్పడింది వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని రాజపేట మండల శాఖ డిమాండ్ చేశారు. బిజెపి రాజపేట మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్, మాజీ పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కంచర్ల శ్రీనివాసరెడ్డి, కోయ మధు, బూర్గు శేఖర్ రెడ్డి జెన్న సిద్ధులు గవ్వల సిద్ధేశ్వర్, అంకతి భాస్కర్, సోమసాని చంద్రమోహన్ తదితరులున్నారు. రాజపేట మిల్క్ చిల్లింగ్ సెంటర్ ముందు, తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన సందర్భంగా నినాదాలు చేశారు. పాడి రైతులను ఆదుకోకపోతే ఆందోళన ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.

# రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



*ఆలేరు మార్చి 17 ప్రభాతవార్త*

పాడి రైతుల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.. వర్షాధార పంటలపైనే ఆధారపడే రైతన్నలు ప్రత్యామ్నాయంగా పాడీ రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు బకాయిలు పెడుతున్నారని దీంతో రైతన్నల బతుకులు రోడ్డున పడుతున్నాయి అన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పాల ఉత్పత్తి జరిగేది ఆలేరు నియోజకవర్గం అని తెలిపారు దీంతోపాటు నార్ముల్ (మదర్)డైరీ విజయ డైరీ ఆస్తులను అమ్మకానికి పెట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం పాలకు బోనస్ ఇవ్వకుండా ఉన్న పాలరేట్లను తగ్గించిందన్నారు. తక్షణం పాడి రైతులకు బకాయిలు చెల్లించి సబ్సిడీతో పశువులకు దాన బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరి పంట నష్టం అంచనా వేసి ప్రతి రైతుకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి కుమారస్వామి గౌడ్ నందగంగేష్చ్, భోగ శ్రీనివాస్ వడ్డేమాన్ నరేందర్ అంకిరెడ్డి శ్రీనివాస్ , పూల హనుమంతు మాస పేట రాజు సురేష్ తోట మల్లయ్య దశరథ సుంకరి సృజన్ కళ్లెం రాజు జాలపు సురేందర్ రెడ్డి పత్తి రాములు కంతి శంకర్ మిట్టపల్లి భాస్కర్ సతీష్ నరసింహారెడ్డి కట్ట అమరేందర్ రెడ్డి కళ్లెపు యాదగిరి నాయకులు గాజరాజుల శంకర్ శేషత్వం అమర్ బైరి మహేందర్ గౌడ్ గాజుల సారయ్య శ్యామల శ్రీకాంత్ కృష్ణమూర్తి పరశురాములు స్వామి వెంకటేష్ రాజు క్రాంతి భాస్కర్ భరత్ శివ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల టేబుల్ లను బహుకరణ

*ఆలేరు మార్చి 17 ప్రభాతవార్త*



ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సి.పి.డి.సి సభ్యులు జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం డిగ్రీ కళాశాలలో సందర్శించి, 10 టేబుల్ లను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు, అధ్యాపక బృందం ఉపేందర్ రెడ్డి ఉదార స్వభావానికి, వితరణ శీలానికి, కళాశాల అభివృద్ధికి కట్టుబడిన ఆయన నిబద్ధత కు ఎంతో సంతోషిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్ట్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి



*.ఆలేరు మార్చి 17 ప్రభాతవార్త*

ఆలేరు జర్నలిస్ట్ లపై ఆదివారం రోజు రాత్రి సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేష్, భాస్వరాజు అనిల్ తదితరుల పై చర్యలు తీసుకోవాలని ఆలేరు ప్రెస్ క్లబ్ తరపున ఎస్ ఐ రజినీకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు జర్నలిస్ట్ లను ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియా లో కానీ, బహిరంగంగా గాని, వర్కింగ్ జర్నలిస్ట్ లను అవమాన పరుస్తూ కించపరిచే వ్యాఖ్యల పై సహించేది లేదన్నారు. జర్నలిస్ట్ సంఘాలు ఎంతటి వారినైనా ఉపేక్షి ంచేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మొరిగాడి మహేష్, జూకంటి అనిల్, ఎర్ర జాన్సన్, ఎండి షానుర్ బాబా, సామల సిద్ధులు, ఆరే భాను ప్రసాద్, తోట మల్లయ్య, మల్లెలకల రవి, కూళ్ల సిద్దులు, వంగరి శివకుమార్, సీసా సాయికుమార్, బైరి విశ్వనాథం గౌడ్, గుండు మహేందర్, సిరిగిరి స్వామి, పోతుగంటి సంపత్ కుమార్, గుండు మధు, చింతకింది వెంకటేశ్వర్లు, ఎలగల శ్రీను, కొంతం సిద్ధార్థ, మల్లిగారి శ్రీను, శ్రీధర్, పాల్గొన్నారు.

జాల లో చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి రాజాపేట, మార్చి 17 ప్రభాతవా రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన చెవిటి ప్రభాకర్ (35) ఆదివారం రాత్రి బైక్ పై వెళ్తూ చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. గ్రామం నుండి సమీప దేవాలయానికి బైక్ పై వెళుతున్న క్రమంలో ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగింది. తలకు బలమైన గాయం తగలడంతో అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. హోలీ పనిచేసుకొని జీవిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు పేరెంట్స్ కు గుర్తింపు తేవాలి



*రాజాపేట మార్చి 17 ప్రభాతవార్తా*

రాజాపేట మండలం నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం సోమవారం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి విషయాల గురించి పరీక్షల్లో ప్రశ్నలకు ఎలా జవాబులు రాయాలనే విషయాలను వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్, ఎం శ్రీనివాసరెడ్డి, ఆర్.రాధా రాణి, మహిపాల్ రెడ్డి, ఆర్.మధుసూదన్, ఎస్. వీరస్వామి, పి. సరోజ లు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



*తుర్కపల్లి, మార్చ్ 17 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా తలారి దయానా, డీఈవోగా సహస్ర, ఎంఈఓ గా అర్పియా, ప్రధానోపాధ్యాయురాలుగా ధృతి తమ ఒక్కరోజు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జే అరుణ, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాధిక, మీనా ,రజియా, రమేష్, సరళ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



*తుర్కపల్లి ,మార్చ్ 17 ప్రభాత వార్త*

ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 40,000 నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ శత్రు నాయక్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు పాల ధరను పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆకుల భాస్కర్, జిల్లా నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, షేక్ చాంద్ పాషా, కానుగంటి భాను ,తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన.ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్

*ఆలేరు మార్చి 17 ప్రభాతవార్త*



ఆలేరు పురపాలక సంఘం 6 వ వార్డు బహదూర్ పేట మొదటి వార్డు లో అంగన్వాడి సెంటర్ లను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఏ ఐ పాహిమ్ సందర్శించారు. బాలామృతం సరఫరా ,అనగన్వాడీ కేంద్రాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా . ఫుడ్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, ఫ్రీ స్కూల్ పిల్లల రిజిస్టర్ మరియు అంగన్వాడీ సెంటర్ నుండి అందుతున్న సేవల లబ్ధిదారుల రిజిస్టార్స్ ను రికార్డులను పరిశీలించారు.. ఈ కార్యక్రమం లో మాజి కౌన్సిలర్ చింతలపణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం ఏ ఎజాస్, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, అంగడి ఆంజనేయులు,, కుళ్ళ సిద్దులు, బాబా, ఖమ్మంపల్లి శ్రీరాములు, స్వామి, ఐసీడీసీ సూపర్వైజర్ ఉమారాణి, సూపర్ వైసర్స్, ప్రాజెక్ట్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల కోసం మిషన్ భగీరథ కార్మికుల అవస్థలు

## ఉంటే ఉండండి లేకపోతే వెళ్ళండి అంటూ నిరక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న యాజమాన్యం

*..నూతనకల్.. మార్చి 17 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ వర్కర్స్ వేతనాలు గత ఐదు నెలల నుండి ఇవ్వకుండా యాజమాన్యం నిరక్ష ్యల్లి వహించడన్ని నిరసిస్తూ సోమవారం మిషన్ భగీరథ ప్లాంట్ ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) అధ్యక్షులు ఎల్.రమేష్ పాల్గొని మాట్లాడుతూ జీతభత్యాల కోసం ప్రతిసారి ధర్నాలు, ఆందోళన నిర్వహించడం పరిపాటిగా అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే కుటుంబ పోషణ భారంగా మారిందని దీనిని యాజమాన్యం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ భార్యలు పనిచేసి డబ్బులు ఇస్తే మేము పెట్రోల్ పోసుకొని డ్యూటీలు చేయాల్సిన పరిస్థితి ఈ కంపెనీలో ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి వేతనాల చెల్లించాలని పదేపదే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా అనేక తేదీలు వాయిదాలు వేస్తున్నారని, ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే సమ్మె చేస్తామని తెలియజేసినప్పటికి స్పందించడం లేదని అన్నారు. దీనితో




కార్మికులలో అసంతృప్తి పెరిగి, వేతనాలు లేక సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యాజమాన్యం దిగి వచ్చి వేతనాలు చెల్లించిన తర్వాతే డ్యూటీలకు వెళతామని భీష్మించుక కూర్చున్నారు. దశలవారీగా ఈ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అయినా కూడా యాజమాన్యం ఉద్యోగంలో ఉంటే ఉండండి లేకపోతే వెళ్ళండి అంటూ నిరక్ష ్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం దిగివచ్చి జీతాలు అందజేస్తేనే తాము డ్యూటీలోకి వెళతామని లేదంటే ఇదే విధంగా ధర్నాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మొగుళ్ళ గోపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల హరికృష్ణ, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, చంద్రయ్య, ఘంటా రామ కృష్ణ, సైదులు, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 నుండి శ్రీరామనవమి వేడుకలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో ఈ నెల 30 నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకు 73 వ శ్రీ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర రావు తెలిపారు. సీతారామ కళ్యాణ వసంత నవరాత్రోత్సవాల ప్రారంభ సూచకంగా సోమవారం మందిరంలో మహిళా భక్తులచే పసుపు కొట్టే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలకు ముందు భక్తులు తెచ్చిన పసుపు కొమ్ములను స్వామి వారి సన్నిధిలో కొట్టి, అట్టి పసుపును శ్రీరామ నవమి వేడుకల్లో ఉపయోగించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు వాయణాలు అందజేశారు. అధిక



సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందిర ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి సుధారాణి, గండూరి రాధిక, సోమా సుమన్, షీలా శంకర్, రాజు, కందుల శ్రీను, వరగాని వెంకటేశ్వర్లు, విజయ్, భరత్, దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, సహాయ అర్చకులు రాఘవాచార్యులు, రాచర్ల ప్రేమలత, నకరికంటీ హైమలత, సోమా శోభ, కొత్తూరు స్వాతి, బిందు, నాగలక్షి ్మ, పద్మ, నాగరాణి, షీలా రేణుక, పాల్గొన్నారు.

## ప్రజల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*తిరుమలగిరి మార్చి 17 ప్రభాతవార్త.*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలగిరి మండల తహాసిల్దార్ హరి ప్రసాద్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజక వర్గ ప్రాంతంలో శ్రీరామ్ సాగర్ కాల్వ నీటిని నమ్ముకొని రైతాంగం వరి పొలాలను నాట్లు వేసినారని నీళ్ళు సక్రమంగా సకాలంలో రానందున పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎండిపోగా మిగిలిన పొలాలను కాపాడటానికి నీటిపారుదల అధికారులు రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాంసాగర్ నీటిని ఇప్పటినుండి కనీసం నెలరోజుల పాటు నిర్విరామంగా విడుదల చేసి రైతుల్ని ఆదుకోవాలని కోరారు. సేద్యం చేసుకున్న రైతులకు అందరికీ రైతు భరోసా ఇచ్చి ఆదుకుంటామని ఇచ్చిన హామీ నీటి మూటలుగా మారిందని విమర్శించారు. నేటికీ రైతు భరోసా అందక ప్రైవేటు అప్పులు తెచ్చి రైతులు అప్పులపాలవుతున్నారని, 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని రైతు భరోసా బోనస్ వెంటనే చెల్లించి రైతులని ఆదుకోవాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు లేని పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, మహాలక్షి ్మ పథకం కింద మహిళలకు 2500 రూపాయలు చొప్పున అదేవిధంగా భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలనీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 16 మాసాలు పూర్తిగా కావస్తున్న హామీల అమలు చేయడంలో ఘోరంగా వైఫలమయిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడియం లింగయ్య, కడారి లింగయ్య, చిత్తలూరు సోమయ్య, పానుగంటి శ్రీను, పులిమామిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## వల్లభ మిల్క్ కంపెనీ ముందు తీవ్ర ఉద్రిక్తత

*చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామంలోని వల్లభ మిల్క్ ప్రొడక్ట్ కంపెనీ ముందు సోమవారం సాయంత్రం తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. పరిశ్రమ మూలంగా కాలుష్యం వ్యాపిస్తుందని ఆరోపిస్తూ గ్రామస్తులు ఇటీవల ఆందోళన చేసిన నేపథ్యంలో పిసిబి అధికారులు తనిఖీలకు వస్తున్న సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున కంపెనీ ముందుకు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న కంపెనీకి చెందిన ప్రైవేటు వ్యక్తులు, కంపెనీ సిబ్బంది కర్రలతో గ్రామస్తులపై దాడులకు దిగారు. ఈ దాడుల్లో చౌటుప్పల్ మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డితో పాటు పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.

## విద్యార్థులకు పదో తరగతి మైలురాయి : జిల్లా కలెక్టర్ హన్మంతరావు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 17 ప్రభాతవార్త*

పదో తరగతి విద్యార్థులకు మైలురాయి లాంటిందని జిల్లా కలెక్టర్ హనుమంతారావు అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం కంకణాలగూడెం పరిధిలోని శేరిగూడెం గ్రామంలోని పదో తరగతి విద్యార్థి భరత్ చంద్రాచారి ఇంటికి సోమవారం రాత్రి వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థితో మాట్లాడుతూ ఏమి చదువుతున్నావంటూ పలకరించారు. మార్చి నెలకు సంబంధించిన నిత్యవసర సరుకుల నిమిత్తం రూ.5 వేలను అందజేశారు. భరత్ జీవితంలో స్థిరపడే వరకు సహకారం అందిస్తామన్నారు. ఇంటి పోషణ కోసం స్వయంగా సరుకులు తీసుకుని వచ్చి ఆ కుటుంబానికి అందించి జిల్లా కలెక్టర్ మానవత్వాన్ని చాటుకున్నారు. పదో తరగతి కష్టపడి చవిది పాస్ అయితే జీవితంలో విజయానికి తొలిమెట్టు అవుతుందన్నారు. దీంతో తల్లిదండ్రులకు, గురువులకు, జిల్లా, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు అందుతాయన్నారు. ఆత్మ విశ్వాసంతో చదవాలన్నారు. అధైర్య పడవద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ కృష్ణ, భరత్ చద్రాచారి తల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట




## అసమర్థ పాలనకు చరమగీతం పాడండి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రభుత్వం చేతగాని చేవలేని పని తనాన్ని ఎండగడుతూ ప్రజల పక్షాన కొట్లాడే ప్రధాన పాత్ర బీఆర్ఎస్ పోషిస్తుందని అందులో భాగంగా ఈ నెల 20న నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేకుంటూ ఏప్రిల్ 27న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడుతున్న పదజాలం ఏమిటని అలాంటి పదజాలాన్ని ఖండించని మేధావులు రాష్ట్రంలో ఉన్నారంటే దిగజారుడు రాజకీయాలు కనిపిస్తున్నాయన్నారు. జగదీష్రెడ్డి స్పీకర్ను అవమానించాడంటే ఆ వీడియోలు చూస్తే ఎక్కడ అలా లేదని అయినా దాన్ని సాకుగా చూపి దళిత స్పీకర్ను అంటారా అని అంటున్నారని పదే పదే స్పీకర్ను దళిత స్పీకర్ అంటూ మీరే అవమానిస్తున్నారని ఓ పదవి వచ్చిన తరువాత కూడా స్పీకర్ను స్పీకర్గా గుర్తించకుండా దళిత స్పీకర్ అంటున్న కాంగ్రెస్ నాయకులు మాటలు మార్చుకోవాలన్నారు. జగదీష్ రెడ్డి ఎక్కడ తప్పు మాట్లాడలేదని అయినా జగదీష్రెడ్డిని బయటకు పంపించారని జగదీష్రెడ్డి అసెంబ్లీలో ఉంటే మీ ఆటలు సాగడం లేదని అందుకు బహిష్కరిస్తామని అప్రజాస్వామికంగా చీకటిరోజును తలపించేలా జగదీష్రెడ్డిని బయటకు పంపారని అన్నారు. అసెంబ్లీ సాక్షి గా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి మహిళా జర్నలిస్టు అయినా సరే ఏ జర్నలిస్టు అయినా యూట్యూబ్, సోషల్ మీడియావాళ్ళు ఇష్టామొచ్చినట్లు మాట్లాడుతున్నారు తోలు తీస్తా బట్టలూడదీసి కొడుతా అని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి మతిభ్రమించి మాట్లాడుతున్నారు అన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, దావుల వీరప్రసాద్ యాదవ్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, తూడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

## తండు సూరయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

*.నూతనకల్.. మార్చి 17 ప్రభాతవార్త*

..మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ తండు శ్రీనివాస్ తండు యాదయ్య ల తండ్రి తండు సూరయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి లు అన్నారు. సోమవారం తాళ్ళసింగారం గ్రామంలో సూరయ్య పార్థివ దేహం పై పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సూరయ్య ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తండు సత్యనారాయణ గౌడ్, డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పల్స లింగయ్య, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రావు, మాజీ ఎంపిటిసి చిత్తలూరి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు బత్తిని వెంకటేష్, రాజలింగం, జటంగి గణేష్ యాదవ్, నెల్లుట్ల రవి, యాక స్వామి, కేతావత్ బానియా, గుగులోతు నిమ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ జి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

భువనగిరి రూరల్ మార్చి 17 ప్రభాతవార్త

:మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీ వాజ్ పెయ్ శత జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం లో సోమవారం ఉత్సవాల జిల్లా కన్వీనర్ బడుగు జహంగీర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ మాట్లాడుతూ జిల్లా ప్రాంతంలో అటల్ జి జ్ఞాపకాలను సేకరిస్తూ, కవులు కళాకారులు, ఆర్మీలో పని చేసినటువంటి వ్యక్తులను గుర్తించి కార్యక్రమంలో పాల్గొనె విధంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ అటల్ ఉత్సవాల కో కన్వీనర్ లు పట్నం కపిల్, కొప్పుల



యాదిరెడ్డి, కే లక్షీ మ్రనారాయణ, కానుకుంట్ల రమేష్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్, వట్టు పల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, నల్ల నర్సింగ్ రావు, పట్నం రోజా శ్రీనివాస్, చంద మహేందర్ గుప్తా, సూరి లావణ్య శ్రీనివాస్, చందుపట్ల వెంకటేశ్వరరావు, రత్నపురం బలరాం , రామ గౌడ్, జనపల్లి శ్యాంసుందర్, కాసాని శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం , లింగస్వామి, శ్రీకాంత్, ప్రవీణ్, ఆనంద్ , మంగు నరసింహారావు, భాస్కర్ పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా కళా ప్రదర్శన.

తిరుమలగిరి మార్చి 17 ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా సాంస్కృతిక కళాబృందం చే సంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు అర్థమయ్యే రీతిగా కళా ప్రదర్శన చేశారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం గ్రామంలో రైతు భరోసా. స్వయం సహాయక సంఘాలకు నిధులు. స్కిల్ యూనివర్సిటీలు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు. రైతు రుణమాఫీ 500 రూపాయలకు వంట గ్యాస్ వంటి ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడారు పరిసరాల పరిశుభ్రత వడదెబ్బ తీవ్రతపైన



ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ భీమ్ సింగ్. టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్. గ్రామ కార్యదర్శి సరిత. సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు.

తిరుమలగిరి మార్చి 17 ప్రభాత వార్త.

తిరుమలగిరి తహసిల్దార్ కార్యాలముందు ఆరు రోజుల నుండి నిరసన దీక్షలు కొనసాగుతున్నమ్మార్పీఎస్ నిరసన దీక్షలుఅలసిపోయేది లేదు వెనక్కి తగ్గేది లేదు నినాదం చేస్తూ దీక్షలను కొనసాగిస్తున్నారు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత శాస్త్రబద్ధంగా జరగాలి ఉస్మానియా యూనివర్సిటీలోవిద్యార్థి ఉద్యమాలలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిషేధించడంరాజ్యాంగపు హక్కులను కాలరాయడమేబావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడంపౌర హక్కులను కాలరాయ్నప్రభుస్విరంకుశ తత్వానికి ఇది నిదర్శనంమహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా కో!!ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తహసీల్దారి కార్యాలయం ముందు 6వ రోజు నిరవధిక నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు నేడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో బిల్లు ప్రవేశపెట్టి శాస్త్రీయంగా చట్టబద్ధత కల్పించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ పై నియమించిన జ్యుడీషియల్ షమీం అక్తర్ కమిటీ రిపోర్టును పున పరిశీలించాలి ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్లు వర్గీకరణ చేయాలి ఎస్సీలను ఏబిసిడిలుగా నాలుగు గ్రూపులుగా వర్గీకరణ చేయాలి. తెలంగాణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు మరియు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమాలు జరగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించడం పౌర హక్కులను రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభుత్వం హరించేయడమేనని తెలిపారు ఇది ప్రభుత్వ నిరంకుశ తత్వానికి నిదర్శనమని పౌర హక్కులను కాలరాసిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం మునగడ కొనసాగలేవని ఇది పాలకులు గుర్తెరిగి వ్యవహరించాలని తెలిపారు..

# ప్రజావాణి లో 62 దరఖాస్తులు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ పి రాంబాబు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రజవాణి ధరఖాస్తులు సరైన రీతిలో అర్జీదారులకు సమధానమిస్తూ పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు 7080 కిలోమీటర్ల నుండి వారి సమస్యలు చెప్పటానికి ప్రజావాణి కి వస్తున్నారు కాబట్టి ప్రతి ఆర్జిని పరిశీలించి ఖచ్చితమైన సమాధానం తెలుపుతూ వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కి వచ్చేటపుడు అధికారులు తమ శాఖ పరిధిలో ఉన్న దరఖాస్తుల స్థితి ఎంతో తెలుపుతూ అబ్ స్ట్రాక్ట్ తీసుకొని రావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే భవనం లో నిర్వహించే ప్రజావాణి ధరఖాస్తులు జిల్లాలో 36 ధరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని శాఖల వారీగా చదివి వినిపించారు. పెండింగ్ లో ఉన్న 36 రాష్ట్ర స్థాయి ప్రజావాణి ధరఖాస్తులు , అలాగే 630 జిల్లా స్థాయి ప్రజావాణి ధరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారు. కలెక్టరేట్ సిబ్బంది అందరు పేస్ రికగ్నయిజేషన్(బయోమెట్రిక్) ద్వారా తప్పనిసరిగా ప్రతిరోజు ఉదయం 10:30 లోపు అలాగే సాయంత్రం 5:00 తర్వాత ప్రతిఒక్కరు హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నందున అధికారులు తమ శాఖ కి సంబందించిన కార్యాలయాల మున్సిపాల్టీ, గ్రామ పంచాయతీలకి ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలని, అలాగే వివిధ శాఖల కార్యాలయాలకి సంబందించిన బడ్జెట్ వివరాలని ట్రెజరి లో మార్చి 19 లోపు సమర్పించాలని సూచించారు. మార్చి 21 నుండి పదవతరగతి వార్షిక పరీక్షలు ఉన్నందున స్క్వాడ్ గా పంచాయతీ రాజ్, రెవిన్యూ శాఖ అధికారులకి విధులు కేటాయించటం జరుగుతుందని అందరు విధులు తప్పకుండా నిర్వహించాలని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రెవిన్యూ శాఖకి 34 ధరఖాస్తులు , డి ఆర్ డి ఏ కి 5 ధరఖాస్తులు, ఇరిగేషన్ కి 5, వ్యవసాయ శాఖ 3, మున్సిపాల్టీ 3 ధ్రరఖాస్తులు మొత్తం 62 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరి ష్కరించాటానికి సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ డిఏ పిడి వివి అప్పారావు, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఈ ఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీదర్ రెడ్డి, డి టి డి ఓ శంకర్, సి పి ఓ కిషన్, ఎస్ సి వెల్ఫేర్ అధికారి లత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# తరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ

తిరుమలగిరి మార్చి 17 ప్రభాతవార్త.



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశ అనుసారం10 వ తరగతి విద్యార్థులకు ఒక్కొక విద్యార్థి కి 6పెన్నులు, పెన్సిల్, స్కేల్, జామెంటరీ బాక్స్, ఎక్సమ్ ప్యాడ్, పంపిని చేయడం జరిగిందని అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ తెలిపారు. రాబోయే పరీక్షలలో ప్రతి విద్యార్థులు క్రమశిక్షణతో వారి ప్రతిభను కనపరిచి మండలంలో మంచి ర్యాంకులు తేవాలని ఆయన అన్నారు జిపిఏ 10/10 రావాలని ఆయన సూచించారు ఆయన వెంట ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

# చట్ట పరిధిలో సమస్యల పరిష్కారం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె .నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్, మార్చి 17 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం అట్టాహాసంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షునిగా బొబ్బిళ్ల మురళి తిరిగి రెండో సారి పదవీ బాద్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, వర్కాల స్వప్న రవి, పెద్ది సుధాకర్‌శర్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహాకరంతో రామాలయాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం పాలకవర్గం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహా, షాదీకాణా చైర్మన్ ఎండి. కరీం, మొగుదాల రమేష్‌గౌడ్, బొడిగె బాలక్రిష్ణలతో పాటు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విషపూరిత వాయువును వదులుతున్న పరిశ్రమను తరలించాలి

*బీబీనగర్, మార్చి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో గల ఈకో న్యాచురల్ కెమి ఫ్యూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఇష్టారాజ్యంగా విషవాయువు వదలడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమను వెంటనే గ్రామం నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు సోమవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పరిశ్రమ వదిలే విషవాయువుతో ప్రజలతోపాటు పాడి పశువులు ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని వినతి పత్రంలో తెలిపారు. పురాతనమైన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో పరిశ్రమను ఏర్పాటు చేయడంతో, ఆ పరిశ్రమ వదినే విషవాయువుతో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమను గ్రామం నుంచి తరలించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, నాయకులు ఆకుల ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# కొండమడుగు సీతారాముల లగ్నపత్రిక

*బీబీనగర్, మార్చి 17 ప్రభాతవార్త :*



మండలంలోని కొండమడుగు గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏప్రిల్ 6న జరిగే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం సీతారాముల లగ్నపత్రికను పండితులు నేర్లపల్లి ఆంజనేయ శర్మ, సురేష్ శర్మలు ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, గ్రామ పెద్దలకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద సుర్వి వేణు గౌడ్ సహకారంతో స్టోర్ రూమ్ కు శంకుస్థాపన చేశారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి ప్రహరీ చుట్టు గ్రిల్స్ రంగ సుదర్శన్ సహకారంతో వేయడానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ ఉప సర్పంచ్ రంగ గోపాల్ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారు,మాజీ ఎంపీటీసీ కడెం చంద్ర శేఖర్,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ గార్లపాటి కృష్ణమూర్తి, జల్లి అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ వార్డు సభ్యులు రామిడి ఎల్లారెడ్డి, వాకిటి సత్యనారాయణ రెడ్డి, పంజాల రమేష్ గౌడ్, కడెం జంగయ్య, దేశం శ్రీకాంత్ గౌడ్, హైస్కూల్ మాజీ చైర్మన్ కనకబోయిన రాజ మల్లేష్, ఎరుకల బిక్షపతి గౌడ్, ఆరుముళ్ళ జహంగీర్, వాకిటి రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ, సురేష్ శర్మ గారికి, బత్తుల శ్రీనివాస్ గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్ , నీలం లక్ష్మణ్, అరిగే వెంకటేష్,రామిడి మాధవరెడ్డి, గాండ్ల రవి, కనకబోయిన నాగరాజ్,ఉప్పల అంజయ్య చారి, ఎరుకలి రమేష్ గౌడ్, దేవస్థానం కమిటీ సభ్యులు పట్నాల వెంకటేష్ ,అల్లదుర్గం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కంకర రోడ్డుని బిటి రోడ్డుగా మార్చాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం

*ఆత్మకూరు (ఎం) మార్చి 17 ప్రభాతవార్త:*



మండలంలోని తుక్కాపురం నుండి రహీంఖాన్ పేట వరకు ప్రధాన మెయిన్ రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా తుక్కాపురం నుండి రహీంఖాన్ పేట వరకు ప్రధాన మెయిన్ రోడ్డు పై ఉన్న గుంతలను పూడ్చాలని, కంకర ఉన్నందున ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డు పనులు అసంపూర్తి కాలేదని దీనికి ప్రభుత్వ అధికారులు బాధ్యత వహించాలని, తక్షణమే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కలవల రమేష్, కన్నెబోయిన ఐలయ్య, జె సత్యం, కేశవులు, సామ వెంకట్ రెడ్డి (సిఐటియు మండల కన్వీనర్) బడికే ఐలయ్య, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గించిన పాల ధరలు పెంచాలని వినతి పత్రం అందజేత



*ఆత్మకూరు(ఎం) మార్చి 17 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పాల ధరలను లీటర్ కు 12 రూపాయలు తగ్గించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రభుత్వం పాల ధరలను పెంచి రైతులను ఆదుకోవాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కిసాన్ మోర్చా పిలుపు మేరకు మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ మదర్ డైరీ విజయ్ డైరీ ఆస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, 3,4నెలల నుండి రైతుల పాల బిల్లులు ఇవ్వకుండా పాడి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. చెరువులలో నీళ్ల లేక, పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, ఎండిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. వరి పంట ఎండిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఇప్పటికీ కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, తక్షణమే రైతుల రుణాలను మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోప్ పర్సన్ బొబ్బల ఇంద్ర రెడ్డి, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, బీజేవైఎం నాయకులు సూర్య, పవన్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు నరసింహారావు, నాయకులు గడ్డం స్వామి, ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

*ఆత్మకూర్ (ఎం) మార్చి 17 ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే తెలంగాణ రాష్ట్రం లో ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆత్మకూర్ (ఎం) మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు లేకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం ద్వారా ఎస్సి లలోని మాదిగలకు, ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం జరిగుతుందని ప్రభుత్వం వర్గీకరణ చట్టం అమలులోకి తీసుకు వచ్చిన అనంతరం మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. వర్గీకరణ సంపూర్ణ మైన అమలు కోసం ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు భూషి చంద్రయ్య మాదిగ, మామిడి అనిల్ మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ, కానుకుంట్ల స్వామి మాదిగ, గట్టు బాబు కుమార్ మాదిగ, కదిరే శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

*గుండాల , మార్చి 17 ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎం. ఏ రహీం అన్నారు. సోమవారం ఆయన గుండాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు రోజుకు కనీసం ఒక్కసారైనా తమ పిల్లలతో సంభాషించుకోవాలని ,ముఖ్యంగా రాత్రి భోజనం సమయం లో ఉండాలని కోరారు పిల్లలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు . మట్టిలోని మాణిక్యాలను వెలికితీతకు ప్రోత్సహిస్తున్న అధ్యాపకుల కృషి అభినందనీయమని కొనియాడారు .పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వివిధ కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు .పదవ తరగతి ఉత్తీర్ణతలో పదికి పది శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని వెల్మజాల గ్రామంలో పాఠశాల విద్యార్థులందరికీ ఆయన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అంగన్వాడీల 48 గంటల సమ్మె ప్రారంభం

*మిర్యాలగూడ మార్చి 17 ప్రభాతవార్త*

అంగన్వాడీసమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ఈనెల 17, 18న 48 గంటల సమ్మెలో భాగంగా సోమవారం మొదటి రోజు సమ్మె 50 శాతం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) కార్యదర్శి బొందు పార్వతి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి పట్టణ కార్యదర్శి తిరుపతి రామ్మూర్తిలు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి నెల ఒకటిన వేతనాలివ్వాలని, అంగన్వాడీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా వంటి పూట బడి, మే నెల అంతా ఇద్దరికీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 2లక్షలు, ఆయాకు ఒక లక్ష, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్ యాప్లన్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే ప్రస్తుత జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ, సైదమ్మ, రషీద బేగం, షాహీన్ పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

*గుండాల, మార్చి17 ప్రభాతవార్త:*

మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు సోమవారం ఆమె గుండాల గుండాల మండలం బూరుజుబావి గ్రామం నుంచి వెల్మజాల గ్రామం వరకు వెళ్లే దేవాదుల కాలువ వెంట ఎండిపోయిన పంటలను పాదయాత్రగా వెళ్లి పరిశీలించారు .ఈ సందర్భంగా ఆడగడుగునా రైతులు కన్నీళ్ల పర్వతం నడుమ తమ చేతికి అందొచ్చిన పంటలు ఎండిపోయాయంటూ బోరున విలపించారు. బుర్జి బావి గ్రామానికి చెందిన రైతు తాను దొరికిన చోటల్లా అప్పులు ,సప్పులు చేసి సేద్యం చేసిన వరి పంట పొలాలు గతంలో ఎన్నడు లేని విధంగా చేతికి అందే దశలో ఆరెకరాల పంట పొలం సాగునీరు లేక బీటలు వారి ఎండిపోవడంతో తమ కుటుంబానికి మిగిలింది ఆత్మహత్య శరణ్యమంటూ మాజీ ఎమ్మెల్యే కాళ్ళ మీద పడి బోరున విలపించారు. .నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి దేవాదుల కాలువల ద్వారా సాగునీరును విడుదల చేసి చెరువులు నింపాలని కోరుతూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్లామకృష్ణారెడ్డితో కలిసి ఆమె దేవాదుల కాలువల వెం పాదయాత్ర చేశారు. రైతులకు సాగు సాగునీరు ఇవ్వాలని వేడుకుంటున్న ప్రభుత్వందున్నపోతు మీద వాన పడ్డ చందంగా తయారయిందని అన్నారు.కాంగ్రెస్ నాయకులు తినే ప్రతి ఆహారపు మెతుకు మీద





రైతులచెమట చుక్క ఉందని గుర్తుంచుకోవాలన్నారు. గతంలోబీఆర్ఎస్ ప్రభుత్వం గుండాల మండలానికి 7సార్లు సాగునీరువిడుదల చేసి చెరువులు నింపిందని గుర్తు చేశారు.తక్షణమే దేవాదుల దగ్గర ఉన్న 33 మోటార్ల ను తక్షణమే ప్రారంభించి నవాబ్పేట రిజర్వాయర్ నింపాలని ఆమె డిమాండ్ చేశారు .స్థానిక ఎమ్మెల్యే బీర్లఐలయ్య కళ్లు తెరచి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి తో మాట్లాడి సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతప్రభుత్వంలో వ్యవసాయం పచ్చబడిందని, నేడు కాంగ్రెస్హయాంలో భూగర్భజలాలు అడుగంటి వ్యవసాయంకుదేలయిందన్నారు.కాంగ్రెస్ అంటేనే కరువు అన్నారు. పంట పొలాలు ఎండినరైతులకు ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వెల్మజాల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేశారు. తదనంతరం సీఎం రేవంత్ రెడ్డిదిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ ,మాజీ ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ పి. యాదలక్ష్మి మ్ర,నాయకులు ఎ. మమత, సీనియర్ మద్దుల బాల్ రెడ్డి, పాండు, బాలరాజు ,బాలమల్లు , కోల్కొండ రాములు, సంఘీ బాలకృష్ణ, బాల కొమురయ్య, బాబురి సుధాకర్ ,బొంగు శ్రీశైలం యాదవ్, మొగులాల్, నర్సి రె,డ్డి మచ్చ కొండల్ రెడ్డి, చెన్నారెడ్డి, రంగారెడ్డి, పొన్నగాని మహేష్ ,గడ్డమీది మహోదయ ,బొమ్మిడి మల్లారెడ్డి ,మొసలిరమేష్ రెడ్డి, జట్టంగి రాజు ,ఒడపల్లి సోమన్న, వంగూరి అనీల్, ఎనగందుల నాగరాజు, కొమ్మ గళ్ళ దయాకర్, పురుగుల మచ్చ గిరి, వెలిమినేటి నాగరాజు, పిట్టల పూర్ణ చందర్, గోపాల్ దాస్ వెంకన్న, సురేష్ రెడ్డి, పురుగుల అశోక్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# యువతే రాష్ట్ర అర్థిక భవిష్యత్తు నిర్ణేతలు

## -అచార్య పురుషోత్తం

*మిర్యాలగూడ, మార్చి 17 ప్రభాతవార్త*

తెలంగాణ ధనిక రాష్ట్రమే కానీ ప్రజలు బేదాలుగా మారడానికి గల కారణాలను విశ్లేషించుకొని యువత ప్రతి పనిలో అనాసక్తతను కనబర్చి నిర్వీర్యస్థితిలోకి వెళ్తుందని వారి అసమర్థత రాష్ట్ర అర్థిక పరిస్థితిని దిగజారుస్తుందనిఅర్థిక కార్యక లాపాలలో పాల్గొని అదాయ మార్గాన్ని పెంచడంలో వారే నిర్ణేతలని అచార్య ఈ పురుషోత్తం అన్నారు. సోమవారంకెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్.ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఐపిఎస్ఎ స్అర్అధ్వర్యంలో శాస్త్ర విభాగం మొదటి సారిగా నిర్వహిస్తున్న 'గోత్పోటీనియాలిటిస్ ఇన్ తెలంగాణ స్టేట్-ప్రాస్పెక్టస్ అండ్ ఛాలెంజెస్'అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సులో అయన మాట్లాడారు. తెలంగాణ ఎకానమిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్డాక్టర్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ అర్థిక విధానాలతో సోషలిజం, మార్కెట్ ఎకానమీ మధ్య వ్యత్యాసం వాటి ప్రయోజనాలు,మౌలిక బేధాలు సామాజిక సామాన్య అభివృద్ధిపై వివరించారు. అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత అచార్యులు కోటేశ్వరరావుమాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు పెంచాలన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ విసిటింగ్ అచార్యులుఇంద్రకాంత్ మాట్లాడుతూ అర్థిక నిర్వహణ, అర్థిక సంస్కరణలు, అర్థిక ప్రగతి తర్కానానికి లోబడి ఉంటుందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అచార్యులు ఎస్.రాములు మాట్లాడుతూ నూతన అర్థిక వ్యూహాలు, వాటి ప్రభావం, ప్రజల జీవన ప్రమాణాలపై అర్థికవిధానాల విశ్లేషణ కొత్త వ్యూహాల అవసరం, అర్థిక విధానాలు సాధికారత ఎలా బలపడతాయి అన్న విషయాన్ని వివరించారు.సదస్సు నిర్వహకులు డాక్టర్ నరేష్ మాట్లాడుతూ అర్థిక సమత్యులత, వ్యవస్థల మెం ుగుదల, అర్థికావృద్ధి, ప్రపంచ మారె ్కట్ల ప్రభావం, మార్కెట్దిశలు తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వ విద్యాలయం అచార్యులు ఈ. పున్నయ్య, అధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట*

)ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో మార్చి 10 నుండి 16 వరకు సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 16 వరకు ప్రజా సమస్యల పరిష్కారానికై సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ సర్వే సందర్భంగా సూర్యాపేట పట్టణంలో అనేక సమస్యలు పార్టీ దృష్టికి వచ్చిందన్నారు. సూర్యాపేట పట్టణంలో శివారు ప్రాంతాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. అనేక వార్డులలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిలైట్లు, త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో దోమలు విపరీతంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో ఉన్న భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ పాల్గొని సంఘీభావం ప్రకటించారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, మేకన బోయిన శేఖర్, మద్దెల జ్యోతి, వీరబోయిన రవి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, సిపిఎం 3 టౌన్ కార్యదర్శి చెట్లంకి యాదగిరి, సిపిఎం పార్టీ రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మేకన బోయిన సైదమ్మ, మందడి రామ్ రెడ్డి, కోట సృజన, కంచు గట్ల శ్రీనివాస్, నారాయణ వీరారెడ్డి, అర్వపల్లి లింగయ్య, పందిరి సత్యనారాయణ రెడ్డి, కామ్రేడ్ శ్రీనివాస్, రెడ్డి మోహన్ రెడ్డి, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య, ఒట్టే ఎర్రయ్య, కప్పల సత్యం, బుద్ధ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడాలి. మండల ఆర్యవైశ్యులకు జిల్లా కమిటీలో స్థానం



*చింతలపాలెం,మార్చి 17 , (ప్రభాతవార్త):*

ఆర్యవైశ్యుల అభివృద్ధికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కృషి చేస్తుందని ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం చింతలపాలెం ఆర్యవైశ్య మండల అధ్యక్షులు కట్టమూరి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. చింతలపాలెం మండలానికి చెందిన పలువురు ఆర్యవైశ్యులకు జిల్లా ఆర్యవైశ్య సంఘం లో!!!స్థానం కల్పించారు . జిల్లా ఉపాధ్యక్షులు గా!!!జల్లా జనార్ధన్ , గరిణే నాగేశ్వర రావు, సహాయ కార్యదర్శి గా కే నాగ సాగర్ లకు!!!వెంపటి వెంకటేశ్వర రావు నియామక పత్రం అందచేశారు. అనంతరం వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి!!!సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగన్న, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### ఐదు లక్షల గిరిజనులకు ఉద్యోగాలు కల్పించిన సీఎం కు కృతజ్ఞతలు:

*రాజపేట, మార్చి 17 ప్రభాతవార్త*

రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి అందులో లక్ష మంది గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ఆదివాసి కాంగ్రెస్ తరపున యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ఆయన రాజపేటలో మీడియాతో మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురయిన గిరిజనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత శాంతన చేకూరుతున్నారన్నారు. ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాల్ని పెంపొందించడం కోసం సబ్సిడీతో లోన్ అందించడం హర్షించదగ్గ విషయమని, సహకరించిన క్యాబినెట్ మంత్రులకు ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేలకు ట్రైకార్ చైర్మన్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

## బీజేపీ ఆధ్వర్యంలో భిక్షాటన

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

బిజెపి ఆధ్వర్యంలో పాత గుట్ట రోడ్డు లో ఉన్నటువంటి అఖిల భారత పద్మశాలి సత్రం నుండి యాదగిరి పల్లి చౌరస్తా వరకు భిక్షాటన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు



కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ .. పట్టణంలో పాత గుట్ట యాదగిరి పల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి వాహనాల రాకపోకకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, దాంతోపాటు రోడ్డు మీద ఉన్నటువంటి దుకాణదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, గతంలో ఎన్నోసార్లు అధికార దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయినా కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తా ఉందని, దీనికి నిరసనగా పట్టణంలో అఖిలభారత పద్మశాలి సత్రం నుండి భిక్షాటన చేసి నిరసన తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రజల దగ్గర నుండి ముక్కు పిండి మరి మున్సిపల్ టాక్స్ లు వసూలు చేస్తున్నప్పుడు రోడ్డు వేయడానికి ఏమి ఇబ్బంది అవుతుందని ప్రశ్నించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ప్రజల అవస్థలు కనిపించడం లేదా మీరు ఒకరోజు కార్లు వదిలేసి బైక్ మీద పట్టణం మొత్తం తిరిగితే అప్పుడు తెలుస్తుందని, మీకు ఈ ప్రజలు పడే బాధలు ఇప్పటికైనా తమరు మేల్కొని పట్టణంలో రోడ్లను మరమ్మత్తు చేపట్టి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు ఏ ఒక్కరు కూడా మున్సిపల్ టాక్స్ లు చెల్లించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల చంద్రమోళి, జిల్లా భానుచందర్, దొమ్మాట ప్రభాకర్ , మందోజి నరేష్, బోడ బుచ్చిబాబు, బోనగిరి శ్యాంసుందర్, రంగసత్యం, కర్రే లక్ష్మయ్య, అలేటి కర్ణ, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, వాల్మీకి, అజయ్, శివరాత్రి, శ్రీశైలం, గాదె వంశీ, బొమ్మ నరేష్ ,శివరాత్రి వంశీ, వంగ శ్రీకాంత్ ,శివరాత్రి, అనిల్, చిట్యాల భాను, ప్రవీణ్, నిఖిల్, సంద ప్రవీణ్ పాల్గొన్నారు.

## పాఠశాల తరగతి గది లోనే విద్యార్థి భవిష్యత్తు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్



*మునగాల మార్చి 17 ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థి భవిష్యత్తు పాఠశాల తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని మునగాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠశాల విద్య అత్యంత ప్రధానమని, అలాంటి విద్యని ప్రభుత్వం మోడల్ స్కూల్ వ్యవస్థ ద్వారా కార్పొరేట్ స్థాయిలో పేద విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పాఠశాల లో విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్నిఅందిపుచ్చుకొని క్రమశిక్షణతో బాగా కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆయన కోరారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం త్వరలో జరగబోయే 10వ తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేస్తూ సందడి వాతావరణం లో గడిపారు . ఈ కార్యక్రమంలో అధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు డిపోకు వాటర్ ప్లాంట్ బహూకరణ.

*కోదాడ, మార్చి 17, ప్రభాతవార్త:*



మున్సిపల్ పరిధిలోని కోమరబండ వాసవి క్లబ్, కె ఎల్ ఆర్ విజన్ క్లబ్ ల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపోకు వాటర్ ప్లాంట్ ను బహుకరించారు సోమవారం వాటర్ ప్లాంట్ ను వాసవి క్లబ్ ఆర్సి వంగవీటి లోకేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్స్ ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం ఆరోగ్యం కోసం తమ వంతు కర్తవ్యం గా వాటర్ ప్లాంట్ ను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ హర్ష ఓరుగంటి శ్రీనివాసరావు ఉపేందర్ ఆర్టీసీ సిబ్బంది వాసవి క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

*అనంతగిరి మార్చి 16 ప్రభాత వార్త:*

అక్రమంగా ఆటోలో 9క్వింటాల రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొమరబండ పాలెం గ్రామానికి చెందిన కుంభం ఉపేందర్, [illegible] వీరబాబు అనే ఇద్దరు ఆటోలు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని, నమ్మదగిన సమాచారంతో దుర్గాపురం వద్ద సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రామిరెడ్డి రేషన్ తరలిస్తున్న ఆటోని అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ మేరకు రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోని అదుపులోకి తీసుకొని ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులుగా చాంద్ పాషా ఏకగ్రీవం

*తుర్కపల్లి, మార్చ్ 17 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ మండల అధ్యక్షులుగా చాంద్ పాషాను మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం తుర్కపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఉపేందర్ సమక్షంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చాంద్ పాషా, ఉపాధ్యక్షులుగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య, కోశాధికారిగా మాధవి, సహాయ కార్యదర్శులుగా కళ్యాణి, స్వాతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లేష్, పెంటయ్య ,కరుణాకర్, ఉపేందర్, కవిత ,జయలక్ష్మి, లలిత, భవాని, రవి లు పాల్గొన్నారు

## రైతుల సమస్యలపై తాసిల్దార్ కు మెమోరాండం అందజేసిన బిజెపి నాయకులు

*మోటకొండూర్ మార్చి 17 ప్రభాతవార్త*

రైతుల సమస్యలపై,పాడి రైతుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగ దివ్య కు సోమవారం మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శిస్తూందని ఇంతవరకు రైతు రుణా మాఫీ పూర్తి చేయలేదని,రైతు భారోసా పూర్తిచేయలేదని,వరిపంట ఏండిపోయిన రైతులకు ఏకారాకు 40,000 రూపాయల నష్టపరిహారం చెల్లించాలని,పాడి రైతులకు (పాల ఉత్పత్తి దారుల కు)పాల ధరలు పేంచి అదుకోవాలని,నార్మక్స్ ఆస్తులను అమ్మకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు తండ కృష్ణ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి, కిసాన్ మోర్చా తొడిగెల సురేందర్ రెడ్డి, అలేటి నాగరాజు,బాల్ద నర్సింహులు, శనిగారం ప్రదీప్, పల్లా జితేందర్ రెడ్డి,రేగు ఉపేందర్,బొంగు బాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేపాల లక్ష్మీనరసింహుని గాందోళి మహోత్సవం



*మునగాల మార్చి 17 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రేపాల గ్రామంలో స్వయంభుగా వెలసినశ్రీ రేపాల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి అమ్మవార్లకు వేలాది భక్తజనుల సమక్షంలో గందోళి వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి వసంతోత్సవ కార్యక్రమంలో భాగంగా రేపాల గ్రామంలోని పురవీధుల్లో పల్లకిలో ఊరేగుతుండగా పెద్ద ఎత్తున భక్తులు రంగులు చల్లుకుంటూ గందోలి వసంతోత్సవ వేడుకల్ని అంగరంగ వైభవంగా వేలాదిమంది భక్తజనుల సంబరాల్లో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి వసంతోత్సవకార్యక్రమాన్ని కనుల పండుగగా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం తావివ్వకుండా ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ప్రొబేషనరీ ఎస్సై గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు నిర్వహించారు.

# టిడిపి పార్టీతోనే బిసిలకు, బడుగులకు రాజ్యాధికారం

## - టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త*





తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు, బడుగు బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో పాల్గొని రాజ్యాధికారంలో భాగస్వాములు అయ్యే అవకాశం లభించిందనితెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో తెలుగు మహిళనాయకురాలు తమ్మిశెట్టి ఈశ్వరమ్మ విగ్రహ ఆవిష్కరణకు వచ్చి పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేయడంతోపాటు రూ.2 లకే పేదలకు కిలో బియ్యం అందించిన ఘనత స్వర్గీయ టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. త్వరలో పార్టీ గ్రామ, మండల, పార్లమెంట్, రాష్ట్ర కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2 లక్షల సభ్యత్వాల నమోదుతో తెలంగాణ రాష్ట్రంలో టిడిపిపార్టీ మరోసారి తమ శక్తి ఏమిటో తెలియజెప్పింద ని అన్నారు. పార్టీ పునర్ వైభవం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ క్రమశిక్షణ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు టిడిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారం భించి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకతా ్వన్ని అభినందించారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని పార్టీలో కష్టించి పని చేసేవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలంగాణ రాజకీయాల్లో గొప్ప శక్తిగా టిడిపి పార్టీ ఎదగడం ఖాయమన్నారు. నల్లగొ ండ పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో అభివృద్ధి చేసింది మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రస్తుత ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అన్నారు. తెలుగుదేశం పార్టీని విమర్శించే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని అన్నారు. గరిడేపల్లి మండలం గారకుంట త ండాకు చెందిన రవినాయక్ ఆధ్వర్యంలో 25 మంది కార్యకర్తలు పార్టీలో బక్కని నర్సింహులు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్, ఒరుగంటి ప్రభాకర్, తమ్మిశెట్టి రాములు, కీసరి నాగయ్య వ ఖ ది ం ా జ ్ , బ ా ణ ో త ు నాగేశ్వరరావు, జంగయ్య, ఇంజమూరి వెంకటమ్మ, రౌతుకొండలు, కస్తాల కనకరత్నం, మేకల రామారావు యాదవ్, పొదిళ్ల అమరయ్య, వంట చినకోటిరెడ్డి, శీతల రోషపతి, కోడె వాసు, బాణోతు వెంకటరాం నాయక్, చల్లా వంశీ, మాజీ ఎంపిపి ఆళ్ల భాగ్యమ్మ, ఎస్‌కె.మస్తాన్, తురక గోపి, గుండు వెంకటేశ్వర్లు గౌడ్, బ ా ్ న ా క్య బాలాజీనాయక్, సైదమ్మగౌడ్, తేరంగుల సైదులు, కాశయ్యగౌడ్, రామకృష్ణగౌడ్, రవినాయక్, బాబునాయక్, నర్సింహనాయక్, వల్లపుదాసు కోటయ్యగౌడ్, ఆళ్ల కోటయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి17,ప్రభాతవార్త,*

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని మూడో వార్డు లో మాజీసర్పంచ్, హుజూర్‌నగర్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ సోమవారం సీసీ రోడ్డు డ్రైనేజి నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. వార్డులో ని ప్రజలు రోడ్డు సమస్య ఉన్నదని అరుణ్‌కుమార్ కి విన్నవించటంతో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ10లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామంలో ని అన్నీ వీధుల్లో సీసీరోడ్లు, డ్రైనేజి లునిర్మించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షం, యరగాని గురవయ్య, యరగాని నరసింహారావు, యరగాని గోపి, బత్తిని వీరబాబు, శీలం ఆదెమ్మ, రాగం లింగయ్య, తోట వీరబాబు, యరగాని వెంకటేశ్వర్లు, యరగాని నాగరాజు, గువ్వల నాగేంద్ర, సోమగాని నాగరాజు, మాడుగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ హుండీ లెక్కింపు

## హుండీఆదాయం రూ 1,03,361లు



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి17,ప్రభాతవార్త:*

మండలంలోని గోపాలపురం శ్రీఆంజనేయస్వామి దేవస్థానం లోని హుండీలను సోమవారం లెక్కించారు. నాలుగు నెలలకు గాను రూ 1,03,361 లు హుండీ ద్వారా దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఈఓ టీవీ చలపతి తెలిపారు. దేవాదాయశాఖ పరిశీలకులు పి ఏడుకొండలుపర్యవేక్షణలో హుండీలను తెరిచి లెక్కించారు. అలాగే 01.04 .2025 నుంచి రెండేళ్లపాటు పూజసామాగ్రి, కొబ్బరికాయలు విక్రయించే షాపు నిర్వహించుకోవటానికి నిర్వహించిన బహిరంగవేలం ద్వారా ఏడాదికి రూ 1,32,000 లు ఆదాయం లభించినట్లు చెప్పారు. గ్రామానికే చెందిన మర్రికంటి నాగేశ్వరావు వేలంపాట ను దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో గ్రామప్రజలు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చ నలు, పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సంకష్టహార చతుర్ధి అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో సోమవారం సంకష్టహర చతుర్థి కార్యక్రమాల్లో భాగంగా అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య పాల్గొన్నారు.

# విద్యార్థులంతా కృష్ణవేణిని ఆదర్శంగా తీసుకోవాలి

*మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త*

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన పసుపులేటి కృష్ణవేణి సన్మానసభలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ కృష్ణ వేణి మన పాఠశాలలో 10వ తరగతి చదివి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ రాసి చిన్నతనం నుంచి క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి క్రీడల కోటాలో రైల్వేశాఖలో ఉద్యో గం సాధించడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులంతా కృష్ణవేణిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి లక్ష్మినారాయణ, పొనగండ్ల నారపరెడ్డి, సత్యనారాయణ ప్రసాద్, శ్రీమన్నారాయణ, రషీద్, నర్సింహారావు, శాంతి, సునితకుమారి, రమాదేవి, శైలజ, ఉపేందర్‌రావు, శ్రీవాణి, రాజశేఖర్, అనసూర్యతోపాటు స్కూల్ కమిటి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ అందజేత

## - దాతలు ఊరె వెంకయ్య ఇందిర దంపతులకు సన్మానం



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని మల్లన్ననగర్ ఎంపిపిఎస్ పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేసిన ఊరె వెంకయ్య ఇందిర దంపతులను పాఠశాల హెచ్‌ఎం ఎస్.వెంకటరెడ్డి, ఉపాధ్యాయుడు పి.వెంకటరెడ్డి అనితలు ప్రత్యేక సన్మానం చేసి అభినందించారు. అలాగే పాఠశాలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందించిన దాతలైన తండు హరికృష్ణ, మాజీ కౌన్సిలర్ జక్కుల శంభయ్య, న్యాయవాది తండు ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కోడి ఉపేందర్‌యాదవ్‌తోపాటు మాజీ సర్పంచ్‌గొట్టె వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, నాగమణి, నాగేశ్వరరావు, సైదులు, చుక్కయ్య, గర్రె శ్రీనివాస్, రాంబాబు, బ్రహ్మం, కోటయ్యలను ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో సైదానాయక్, నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ పా ఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక ్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని వారు కోరారు.

# నర్సరీలు, మొక్కల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

*మేళ్లచెరువు మార్చి 17 ప్రభాతవార్త*

మండలంలో కందిబండ, మంగలికుంటతండా గ్రామాలలో సోమవారం నర్సరీలు, హరితహారం మొక్కలు, పల్లె ప్రకృతివనములు, ఉపాధిహామీ పనులు, మంచినీటి పథకాలు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ నర్సరీలకు, హరితహారం మొ క ్కలకు, పల్లె ప్రకృతి వనాలకు స క్రమంగా నీరు పోసి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మంచినీటి పథకాల ఓవర్ హెడ్ ట్యాంకులు వారానికి ఒకసారి పరిశుభ్రపరచాలని, ఉపాధి హామీ పశువుల కొష్టాల నిర్మాణములు వెంటనే పూర్తి చేయాలని, పురవీధుల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులను సక్రమంగా నిర్వహించాలని, గ్రామ పరి శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి దోమలను నివారించాలని అన్నారు. ఈ కార్య క్రమాల్లో కార్యదర్శులు షేక్ రషీద్, బాణోతు సునితతోపాటు గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ వర్గీకరణ రిలే దీక్షలు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 8వ రోజుకు చేరుకునా ్నయి. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ వర్గీకరణ ఆమోదం తెలిపిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎమా ్మర్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చింతిర్యాల నాగయ్య మాదిగ, బయ్యారపు రామారావు మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, కోశాధికారి సోమపంగు రవీ ందర్ మాదిగ, ఎంజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మాదిగ, ఎంజెఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీందర్ మాదిగ, నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, కొండపంగు వెంకటేశ్వర్లు మాదిగ, మీసాల శరత్‌బాబు మాదిగ, కంతి ప్రశాంత్ మాదిగ, గుండెపంగు బాబు మాదిగ, బరిగెల బజారమ్మ, వీరయ్య మాదిగ, పాముల కొండయ్య మాదిగ, మేళ్లచెరువు శ్రీను మాదిగ, పాల్గొన్నారు.